TGTEL/25/A0977

# సంతృప్తితో వీడ్కోలు చెబుతున్నా

**అంబేడ్కర్ స్ఫూర్తితోనే కర్తవ్య నిర్వహణ**

**సంపన్న ఎస్సీలకు రిజర్వేషన్లు ఉండొద్దు**

**వీడ్కోలు సమావేశంలో జస్టిస్ గవాయ్**

**న్యూఢిల్లీ, నవంబరు 21:** పూర్తి సంతోషం, సంపూర్ణ సంతృప్తితో న్యాయస్థానాలను వీడుతున్నట్టు సుప్రీంకోర్టు 52వ ప్ర?ధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ అన్నారు. శుక్రవారం చివరి పనిదినం కావడంతో ఆయన భాద్వేగానికి లోన.యి అనుభవాలను గుర్తుకు తెచ్చుకున్నారు. న్యాయవాదిగా, న్యాయమూర్తిగా నాలుగు దశాబ్దాల పాటు న్యాయ వ్యవస్థతో ఆయనకు అనుబంధం ఉంది. ఆదివారం ఆయన పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో సాయంత్రం సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఆయనను ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ 'నేను రాజ్యాంగాన్ని పట్టుదలతో చదివే విద్యార్థిని. రాజ్యాంగ విలువలైన సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సౌభాతృత్వం నా హృదయానికి దగ్గరగా ఉంటాయి' అని అన్నారు.


# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి


# ఏకగ్రీవం అయిన పంచాయతీలకు
# 10 లక్షల చొప్పున ప్రోత్సాహకం

**రఘునాథపాలెం/హైదరాబాద్, నవంబరు 21**

"రానున్న గ్రామ పంచాయతీ, పరిషత్ ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం ద్వారా పల్లెలు సజావుగా అభివృద్ధి చెందుతాయి. ఏకగ్రీవం అయిన గ్రామ పంచాయతీలకు రూ.10లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకం అందిస్తుంది" అని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వీ వెంకటాయపాలెంలో 33కేవీ విద్యుత్ ఉప కేంద్రానికి ఆయన శంకుస్థాపన చేశారు. హైదరాబాద్‌లోని చేనేత భవన్‌లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ(ఐఐహెచ్‌టీ) ప్రయోగశా లను ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. ఏడాదిన్నర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగానికి వెయ్యి కోట్లు కేటాయించిందని తెలిపారు. కోటి మంది మహిళలకు ఇందిరా మహిళాశక్తి చీరెలు పంపిణీ చేయటంతో చేనేత రంగానికి చేయూత లభించిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వెంకటగిరిలో మా త్రమే ఐఐహెచ్‌టీ ఉండేదని, సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసి ఒప్పించి ఐఐహెచ్‌టీని తెలంగాణకు మంజూరు చేయించారని తెలిపారు.


సంపుటి : 1 | సంచిక : 84 | శుక్రవారం 21-11-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.


# రూ.5 లక్షల కోట్ల భూ కుంభకోణం!

**పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణ ముసుగులో రేవంత్‌రెడ్డి గ్యాంగ్ స్కాం**

**9,292 ఎకరాలను అతి తక్కువ ధరకు కట్టబెట్టి రియల్ ఎస్టేట్ చేసే ప్రయత్నం**

**సీఎం సోదరులు, సన్నిహితులు ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్నారు**

**వచ్చేది మా ప్రభుత్వమే.. భూముల్ని తిరిగి వెనక్కి తీసుకొంటాం: కేటీఆర్**



**హైదరాబాద్, నవంబరు 21:** పారిశ్రామిక భూముల క్రమబ ద్ధీకరణ పేరుతో రేవంత్ ప్రభుత్వం భారీ భూ కుంభకోణానికి తెరలేపిం దని కేటీఆర్ ఆరోపించారు. పరిశ్రమల కోసం గతంలో ప్రభు త్వాలు కేటాయించిన వేలాది ఎకరాల భూముల్ని అతి తక్కువ ధరకు తీసుకొని.. తమ రియల్ ఎస్టేట్ కోసం వినియోగించే యత్నం జరుగుతోందన్నారు. తద్వా రా రేవంత్‌రెడ్డి అండ్ గ్యాంగ్ రూ.5 లక్షల కోట్ల భూ కుంభకోణానికి పాల్పడబోతోందని తెలిపారు. శు క్రవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తెచ్చిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్ ఫర్మేషన్ పాలసీ (హెచ్‌ఐఎల్ టీపీ) ప్రజా ప్రయోజన పాలసీ కాదని, దేశంలోనే అతిపెద్ద భూ కుంభకో ణమని ఆరోపించారు. పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణ ముసు గులో సీఎం రేవంత్‌రెడ్డి తన అను యాయులకు తక్కువ ధరకు కట్టబెట్టి.. భూ కుంభకోణానికి తెరలేపారన్నారు. బాలానగర్, జీడిమెట్ల, సనత్‌నగర్, అజామాబాద్ సహా హైదరాబాద్ లోని కీలకమైన పారిశ్రామిక క్లస్టర్లలో ఉన్న 9,292 ఎకరాల విలువైన భూమిని క్రమబద్ధీకరిం చడానికి ఈ పాలసీ ద్వారా ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఈ భూముల మార్కెట్ విలువ ప్రస్తుతం ఎకరాకు రూ.40 కోట్ల నుంచి రూ.50 కోట్ల వరకు ఉందని, దీని మొత్తం విలువ రూ.4 లక్షల కోట్ల నుంచి రూ.5 లక్షల కోట్ల మధ్య ఉంటుందని పేర్కొన్నారు.

మిగతా 4లో...

# రాజీనామా బాటలో దానం

**- కాంగ్రెస్ అధిష్ఠానం అనుమతి కోసమే ఢిల్లీకి! - పార్టీ పెద్దలు అంగీకరిస్తే పదవికి రాజీనామా**

**- ఫిరాయింపుపై విచారణ జరిగితే వేటే! - అందుకే రాజీనామా యోచనలో నాగేందర్**

**- మళ్లీ ఖైరతాబాద్ టికెట్ ఇవ్వాలని వినతి! - గెలిచొస్తా.. మంత్రి పదవివ్వాలని ప్రతిపాదన?**

**- అధిష్ఠానానికి మరో 3 ప్రతిపాదనలు కూడా..- కడియం శ్రీహరి విషయంలో తర్జనభర్జనలు**

**- ఆయనతోనూ రాజీనామా చేయించే యోచన? - స్పీకర్‌ను కలిసి మరింత గడువు కోరిన కడియం**

**హైదరాబాద్/న్యూఢిల్లీ, నవంబరు 21:** ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడమే మంచిదని దానం నాగేందర్ భావిస్తున్నారా? పార్టీ ఫిరాయింపు పిటిషన్‌పై విచారణ దాకా వెళ్లకూడదని అనుకుంటున్నారా? అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకొని, ఖైరతాబాద్ టికెట్‌పై హామీ తీసుకునేందుకే ఢిల్లీ వెళ్లారా? కాంగ్రెస్ పెద్దలు అనుమతి ఇవ్వగానే రాజీనామా చేస్తారా? కడియం శ్రీహరి సైతం అదే బాటలో ఉన్నారా..? అంటే కాంగ్రెస్ వర్గాలు అవుననే అంటున్నాయి. ఈ అంశంపై పార్టీలో జోరుగా చర్చ నడుస్తోంది. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి, కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ కేటీఆర్ తదితరులు దాఖలు చేసిన పిటిషన్లపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ విచారణ జరుపుతున్న సంగతి తెలిసిందే. గురువారం నాటికి దానం నాగేందర్, కడియం శ్రీహరి మినహా మిగిలిన 8మంది ఎమ్మెల్యేల పిటిషన్లపై విచారణను పూర్తి చేశారు. అనర్హత పిటిషన్లపై ఈ నెల 23కల్లా వివరణ ఇవ్వాల్సిందిగా గురువారం దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు స్పీకర్ మరోసారి నోటీసులు జారీ చేశారు. అయితే, నోటీసులు అందుకున్న రోజే దానం కాంగ్రెస్ పెద్దలను కలిసేందుకు ఢిల్లీ వెళ్లారు. ఫిరాయింపు పిటిషన్లపై విచారణ దాకా వెళ్లకుండా, రాజీనామా చేయడమే మేలన్న భావనలో ఉన్న ఆయన.. అధిష్ఠానం అనుమతి కోసమే ఢిల్లీకి వెళ్లినట్లు సమాచారం. విచారణ పూర్తయిన 8 మంది ఎమ్మెల్యేలతో పాటు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకూ స్పీకర్ నోటీసులు ఇచ్చినా.. వివరణ ఇచ్చేందుకు వారు గడువు అడిగి తీసుకున్నారు.



# పీపీపీ కాలేజీల నియంత్రణ సర్కారుదే

**కొత్త మెడికల్ కాలేజీలపై సీఎం స్పష్టీకరణ**

**నాణ్యమైన వైద్య సేవలకే పీపీపీ విధానం**

**ఒక్కో మెడికల్ కాలేజీకి 50 ఎకరాలు.. 25 ఎకరాల్లో కాలేజీ, ఆస్పత్రి**

**25 ఎకరాల్లో పారా మెడికల్ , నర్సింగ్.. పేదలకు ఉచితంగా 70% పడకలు**

**యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్‌తో తగ్గనున్న వైద్య భారం.. సమీక్షలో చంద్రబాబు**

**అమరావతి, నవంబరు 21:** పీపీపీ పద్ధతిలో కొత్తగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీలపై పర్యవేక్షణ, అజమాయిషీ రాష్ట్ర ప్రభుత్వానిదేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం సచివాలయంలో ఆయన ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించారు. మెడికల్ కాలేజీల నిర్మాణం, కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్సల్ హెల్త్ స్కీమ్ తదితర అంశాలపై అధికారులతో సీఎం సుదీర్ఘంగా చర్చించారు. పేదలకు ఉచితంగా, మెరుగైన సేవలు అందించేందుకు మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. పీపీపీ తొలి విడతలో చేపడుతున్న ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందులలోని మెడికల్ కాలేజీల నిర్మాణ ప్రక్రియపై ఆయన ఆరాతీశారు. ప్రస్తుతం టెండరు ప్రక్రియలోభాగంగా నాలుగు దశలు దాటామని, వచ్చే నెలాఖరు నాటికి పూర్తి చేస్తామని అధికారులు వివరించారు. మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని, దానివల్ల నగరాలు, పట్టణ ప్రాంతాలకే పరిమితమైన ఆధునిక వైద్య సదుపా యాలు గ్రామీణ ప్రాంతాలకూ అందుతాయని వివరించారు. ప్రజలకు, విద్యార్థులకు మెడికల్ కాలేజీలతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ఒక్కో మెడికల్ కాలేజీ కోసం 50 ఎకరాలు కేటాయించామని, ఇందులో 25 ఎకరాల్లో మెడికల్ కాలేజీ, దానికి అనుబంధంగా ఆస్పత్రి నిర్మాణం జరిగితే, మిగతా 25 ఎకరాల్లో నర్సింగ్, పారా



మెడికల్, డెంటల్ ఆయుర్వేదం, వెల్‌నెస్ సెంటర్, యోగా కేంద్రాలు ఏర్పాటు చేసి అన్నింటినీ అనుసంధానించాలని సీఎం సూచించారు.

మిగతా 4లో...

# మత్స్యకారుల జీవితాల్లో మార్పుకోసం కృషి చేస్తా

**వారిని బీసీ-డీ నుంచి బీసీ-ఏ లోకి మార్చేందుకు ప్రయత్నిస్తా**

**పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**



**కొల్లాపూర్/హైదరాబాద్, నవంబరు 21:** రాష్ట్రంలో ఉన్న మత్స్యకారుల జీవితాల్లో మార్పు కోసం కృషి చేస్తానని, వారిని బీసీ–డీ గ్రూపు నుంచి బీసీ–ఏ లోకి మార్చే ప్రయత్నం చేస్తానని పశు సంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు. ప్రపంచ మత్స్యకార్మిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర రాజధానిలో 5 కోట్ల రూపాయలతో 5 ఎకరాల్లో ముదిరాజ్ భవనం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి జూప ల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. మత్స్యకారుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. మత్స్యకారులు అందరికీ పౌష్టికాహారం అందిస్తారని, కానీ వారు మాత్రం ఆకలితో ఉంటారని ఆవేదన వ్యక్తం చే శారు. కాగా, ప్రపంచ మత్స్యకార్మిక దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో ఉన్న మత్స్య కార్మికులకు టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.

# యుద్ధప్రాతిపదికన చేవెళ్ల, మన్నెగూడ రహదారి విస్తరణ

**పనులు సకాలంలో పూర్తవ్వాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం**

**మర్రిచెట్ల కేసు ఉపసంహరించుకున్న పర్యావరణవేత్తలకు సన్మానం**

**954 మర్రిచెట్ల సంరక్షణ బాధ్యత ప్రభుత్వానిదేనని సీఎం హామీ**

**చేవెళ్ల, నవంబరు 21:** హైదరాబాద్ – బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పోలీసు అకాడమీ నుంచి చేవెళ్ల, మన్నెగూడ వరకు రహదారి విస్తరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చెయ్యాలని సూచించారు. ఈ హైవే విస్తరణలో భాగంగా 954మర్రిచెట్లను తొలగించకుండా సంరక్షించాలని కోరు తూ 'సేవ్ బనియన్స్' సంస్థ గతంలో గ్రీన్ ట్రైబ్యునల్‌లో పిటిషన్ వేసి ఇటీవల ఉపసంహరించుకుంది. ఈ నేపథ్యంలో సేవ్ బనియన్స్ ప్రతినిధులు బలంత్రాపు తేజ, పలువురు పర్యావరణవేత్తలు.. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, పరిగి, తాండూరు ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి నేతృత్వంలో సీఎం రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శుక్రవారం కలిశారు. కేసు ఉపసంహరించుకున్న పర్యావరణవేత్తలను సీఎం ఈ సందర్భంగా సత్కరించారు. సేవ్ బనియన్స్ సంస్థ పర్యావరణ



వేత్తలు తయారు చేసిన టీషర్టును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 954 మర్రిచెట్లను సంరక్షించే బాధ్యత ప్రభుత్వానిదేనని హామీ ఇచ్చారు. చెట్లకు నష్టం జరగకుం డా చూస్తామని, పర్యావరణవేత్తలు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రహదారి పనుల్లో జాప్యం జరిగి, ఆ రోడ్డు ప్రాణాంతకంగా మారిందని, ఆ మార్గంలో ఇటీవల జరిగిన బస్సు ప్రమాదం అందరినీ కలిచివేసిందని సీఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎన్‌హెచ్ఏ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కండి

**పెట్టుబడులకు కేంద్రంగా ఫ్యూచర్ సిటీ: భట్టివిక్రమార్క**

**హైదరాబాద్, నవంబరు 21:** రాష్ట్ర అభివృద్ధిలో కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులు భాగస్వాములు కావాల ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ప్రజా భవన్‌లో శుక్రవారం కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'మీ అందరి సహకారంతో 'తెలంగాణ రైజింగ్–2047' లక్ష్యం సాధించాల్సి ఉంది' అని పేర్కొన్నారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం ఆర్థిక పరిపుష్టి, సానుకూల వాతావరణం, నిపుణులైన మానవ వనరులతో తెలంగాణ పెట్టుబడులకు స్వర్గధామమన్నారు. 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 లక్షల కోట్ల డాలర్లకు తీసుకెళ్లాలన్న లక్ష్యంతో తమ సర్కారు పని చేస్తోందని చెప్పారు. డెల్లాయిట్, ఈవై, కేపీఎంజీ, బీసీజీ,



పీడబ్ల్యూసీ, జెఎల్ఎల్ తదితర సంస్థల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. దేశంలోని అత్యుత్తమ పోలీసు వ్యవస్థల్లో తెలంగాణ పోలీసు ఒకటని, శాంతిభద్రతలు పూర్తిగా అదుపులో ఉంటాయని ఆయన తెలిపారు.

# రాంగ్ రూట్ ప్రయాణంపై తెలంగాణ పోలీసుల హెచ్చరిక

**- ఉల్లంఘనలు పెరగడంతో కఠిన చర్యలు**

**- రోడ్డుప్రమాదాలకు ఇది ప్రధాన కారణం - సురక్షిత డ్రైవింగ్‌పై అవగాహన పెంపు**




**హైదరాబాద్, 21 నవంబర్**
రాంగ్ రూట్ ప్రయాణం పెరిగిపోవడంతో తెలంగాణ పోలీస్ శాఖ కఠిన చర్యలకు సిద్ధమైంది. ట్రాఫిక్ రూల్స్‌ను పట్టించుకోకుండా ఎదురీత దిశలో ప్రయాణించే వాహనదారులు ప్రమాదకర పరిస్థితులను సృష్టిస్తున్నారని అధికారులు స్పష్టం చేస్తున్నారు. నగరంలో ఇటీవలి కాలంలో జరిగిన అనేక ప్రమాదాలకు ఈ రకమైన నిర్లక్ష్యమే కారణమని పోలీసులు పేర్కొన్నారు.

రాంగ్ రూట్‌లో ప్రయాణించడం వల్ల ఇతర వాహనదారులు అయోమయంలో పడుతుండటమే కాక, ఢీకొనే అవకాశం కూడా పెరుగుతుందని ట్రాఫిక్ విభాగం తెలిపింది. ముఖ్యంగా బిజీ రోడ్లపై ఈ రకమైన ఉల్లంఘనల వల్ల ప్రమాదాలు గణనీయంగా పెరిగాయని పోలీసులు చెబుతున్నారు. తమ ప్రాణాలతో పాటు కుటుంబాలను బాధలో ముంచే ఇటువంటి చర్యలు ఎవరూ చేయకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవులు నిర్వహించనున్నట్లు పోలీసులు వెల్లడించారు. రాంగ్ రూట్‌లో ప్రయాణించే వారికి భారీ జరిమానాలు, అవసరమైతే కౌన్సెలింగ్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. చట్టాన్ని పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యతగా గుర్తుచేశారు. సురక్షిత రవాణా కోసం ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, స్వల్ప నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు. రోడ్డు భద్రత అంటే మన భద్రతగా భావించి, క్రమశిక్షణతో ప్రయాణించాలని ప్రజలకు సూచించారు.

# స్థానిక, గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యం : ఈటెల రాజేందర్

**- బీజేపీ నూతన కార్యవర్గానికి ఈటెల రాజేందర్ ఆశీస్సులు - కాషాయ జెండా ఎగురవేయాలన్న పిలుపు**

**- మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు నేతృత్వంలో సత్కార కార్యక్రమం - పార్టీ బలోపేతం లక్ష్యంగా కీలక సూచనలు**





**మేడ్చల్ మల్కాజిగిరి, 21 నవంబర్**
మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ నూతన కార్యవర్గ సభ్యులకు శాలువాలు కప్పి ఘన సత్కారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై ఆత్మీయంగా అభినందనలు తెలియజేశారు. పార్టీ బలోపేతం, ప్రజల్లో బీజేపీ సిద్ధాంతాలను విస్తరించాలన్న లక్ష్యంతో ఈ సమావేశం నిర్వహించబడింది. కార్యకర్తలు 24 గంటలు పార్టీ కోసం అంకితభావంతో పనిచేయాలని ఈటెల రాజేందర్ సూచించారు. పదవి అనేది బాధ్యతను పెంచేదని, పార్టీపై నిస్వార్థ నిబద్ధత ఉంటేనే ఆ పదవికి నిజమైన సార్థకత లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇంటింటికి పార్టీని తీసుకెళ్లేలా వ్యూహాత్మక ప్రణాళిక సిద్ధం చేయాలని, ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలు చేపట్టాలని నూతన కార్యవర్గాన్ని ఆయన కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, గ్రేటర్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేయడం లక్ష్యంగా కృషి చేయాలని ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుంచి పైస్థాయి వరకూ సమన్వయం బలోపేతం చేస్తే మాత్రమే ఎన్నికల్లో విజయం సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీగా కట్టుబడి ఉండటం, వాటిని నిరంతరం పరిశీలించడం కార్యకర్తల ప్రధాన కర్తవ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. తాను ఎల్లప్పుడూ స్థానికంగా ఉండి పార్టీ కార్యకలాపాలకు అందుబాటులో ఉంటానని, ఎప్పుడైనా పిలిస్తే వెంటనే వచ్చి సహాయం చేయడానికి సిద్ధమని ఈటెల రాజేందర్ తెలిపారు. నూతన కార్యవర్గం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పార్టీని అధికారంలోకి తీసుకురావడం లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన హితవు పలికారు.

# తెలంగాణ పర్యటనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**- హైదరాబాద్ పర్యటనలో రాష్ట్రపతికి ఘన స్వాగతం**

**- బేగంపేట విమానాశ్రయంలో అధికారుల అతిథ్య సత్కారం - రాష్ట్ర, కేంద్ర నేతలు స్వాగతంలో పాల్గొనడం విశేషం**



**హైదరాబాద్, 21 నవంబర్**
హైదరాబాద్ పర్యటనలో భాగంగా బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి పలువురు ప్రముఖులు ఆమెకు ఆత్మీయ స్వాగతం పలికారు. రాష్ట్రపతి పర్యటనలో అధికార వ్యవస్థ మొత్తం అప్రమత్తంగా ఏర్పాట్లు చేసింది. రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, నగర మేయర్ విజయలక్ష్మి తదితర నాయకులు ఉన్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో నగరంలో భద్రతా వ్యవస్థను మరింత కట్టుదిట్టం చేశారు. ప్రత్యేక మార్గాల ఏర్పాటు, ప్రోటోకాల్ ప్రకారం అధికారులు చర్యలు చేపట్టారు. తెలంగాణ పర్యటన సందర్భంగా రాష్ట్రపతి వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. రాష్ట్ర అభివృద్ధి, విద్య, సామాజిక రంగాలకు సంబంధించిన కార్యక్రమాలు, సమావేశాల్లో ఆమె పాల్గొంటారని సమాచారం అందుతోంది. ఆమె పర్యటనతో నగరంలో అధికారులకే కాక, ప్రజలకూ విశేష ఆసక్తి నెలకొంది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పర్యటన రాష్ట్రానికి ప్రతిష్టాత్మకమని నేతలు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఆమె సూచనలు, మార్గనిర్దేశం మరింత ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు. పర్యటన మొత్తం సాఫీగా సాగేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

# జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న భట్టి విక్రమార్క

**విద్యా వ్యవస్థ బలోపేతమే తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లక్ష్యం**

**యూనివర్సిటీ అభివృద్ధికి ?800 కోట్ల ప్రతిపాదనలపై ప్రభుత్వం సానుకూలత**

**విద్యార్థులకు మంచి అలవాట్లు, ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని సూచన**




**హైదరాబాద్, 21 నవంబర్ 2025**
హైదరాబాద్ జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల్లో పాల్గొనడం గౌరవంగా ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్శిటీ విద్యార్థులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో విద్య, నైపుణ్యాలు, ఉపాధి రంగాలకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. జేఎన్టీయూ వేలాది మంది ఇంజనీర్లు, ఆవిష్కర్తలు, పరిపాలకులను తయారు చేసి దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. యూనివర్సిటీలోని అన్ని పెండింగ్ సమస్యలకు త్వరిత పరిష్కారం లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఇందుకోసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి వచ్చిన ?800 కోట్ల ప్రతిపాదనలపై ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతోందని వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయన ప్రత్యేక సూచనలు చేశారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి, పుస్తకాలు, ల్యాబ్‌లు, పరిశోధన, ఆవిష్కరణ లకు మరింత సమయం కేటాయించాలని సూచించారు. ప్రస్తుత స్టార్టప్ యుగంలో తెలంగాణ దేశంలోనే ప్రధాన ఆవిష్కరణ కేంద్రంగా ఎదుగుతోందని, ఈ అవకాశాలను విద్యార్థులు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. జేఎన్టీయూ వేదికగా జరిగిన ఈ వేడుకల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా సంస్కరణలు, భవిష్యత్ లక్ష్యాలు, పరిశోధనాభివృద్ధి ప్రణాళికలు ప్రధాన చర్చాంశాలుగా నిలిచాయి. విద్యార్థులు-పరిశ్రమల మధ్య అనుసంధానాన్ని ఇంకా బలోపేతం చేయాలని భట్టి విక్రమార్క తెలిపారు.

# ప్రమాదంలో ప్రజాస్వామ్య శ్వాసకోశాలు

మీరు ఆ ప్రసంగాన్ని వింటే ఆ మాటలు బాల్‌గంగాధర్ తిలక్‌వో, జవహర్‌లాల్ నెహ్రూవో, జయప్రకాశ్ నారాయణ్‌వో లేదా నెల్సన్ మండేలావో అయివుం డొచ్చని భావిస్తారు. అయితే మీరు పొరపడ్డారు. ఆ వక్త సాక్షాత్తు గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఆ ప్రసంగం విలేఖర్లకు వీనుల విందుగా ఉంటుందేమో?! గత పదకొండు సంవత్సరాలుగా విలేఖర్ల సమావేశంలో పాల్గొనేలా ప్రధానమంత్రిని అంగీకరింప చేసేందుకు వారు చేయని ప్రయత్నం లేదు కదా. విఫల మనోరథులు అయిన పాత్రికేయులు ఎట్టకేలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెలువరించిన ఆ ప్రసంగాన్ని విని సహజంగానే ఆనందభరితు లయివుంటారు. ప్రత్యక్ష ప్రసారమయ్యే పత్రికా గోష్ఠిలో విలేఖర్లు అడిగే ప్రశ్నలకు సమాధానమివ్వకూడదన్న తన దృఢ సంకల్పాన్ని ప్రధానమంత్రి ఎట్టకేలకు సడలించుకు న్నారేమో నన్న ఆశాభావం సైతం వారి మనస్సుల్లో తటిల్లమని ఉంటుంది. తాము ఇక నిరంతరం జాగ్రత్తగా ఉండవలసిన అవసరం లేదని, తమ అభిప్రాయాలను 'ఒక వైపు' లేదా 'మరో వైపు' అనే పదబంధాలతో వివరిస్తూ సమతుల్య సంపాదకీయాలు రాయవచ్చనే భరోసాను సంపాదకీయ రచయితలకు ప్రధానమంత్రి ప్రసంగం కలిగిస్తున్నది. ఆయన మాటలు వ్యంగ్య చిత్రకారులకు కూడా ఎనలేని ఉత్సాహాన్ని కలిగిస్తాయి. 'ఎవరినీ వదలవద్దు, ప్రధానమంత్రిని సైతం విడిచి పెట్టవద్దు' అన్న వివేకవంతమైన మాటలను గుర్తు చేసుకుంటూ కార్టూనిస్టులు తమ పెన్సిళ్లకు పదును పెడతారు. అవి జాలువార్చిన గీతలు, వ్యాఖ్యలు ప్రజలు తమ పాలకుల అవివేకానికి, అధికార ఔద్ధత్యానికి పగలబడి నవ్వుకునేలా చేస్తాయి. 'పాఠక మహాశయా, నన్ను క్షమించు నేను ఏమి చేస్తున్నానో నాకు తెలుసు' అన్న ప్రార్థనతో సమాజ యథార్థాలను ఎత్తిచూపిన వార్తలు, వార్తా వ్యాఖ్యలు అనేకాన్ని చెత్తబుట్ట పాలు జేసిన ఎడిటర్లకు ఆ మాటలు తమ అసలు విధ్యుక్త ధర్మ నిర్వహణకు ప్రోత్సాహకరమైన పిలుపు అవుతాయి. నరేంద్ర మోదీ మాటలు నిజంగా చాలా స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి, సందేహం లేదు. రామ్‌నాథ్ గోయెంకా (1904–1991) ఔదలదాల్చిన ఆదర్శం సాహసోపేత పాత్రికేయం . ఆ ఆదర్శమే ఆయన నెలకొల్పిన వార్తపత్రికకు మార్గదర్శక ధర్మసూత్రమయింది. ప్రతి రోజూ ఆ పత్రిక మాస్ట్ హెడ్‌లో భాగంగా ఉంటోంది. రామ్‌నాథ్ గోయెంకాను కొనియాడుతూ ప్రధాన మంత్రి ఇలా ఉద్ఘాటించారు: 'రామ్‌నాథ్ గోయెంకా బ్రిటిష్ పాలకుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా దృఢవైఖరితో వ్యవహరించారు. బ్రిటిష్ వారి ఆదేశాలను పాటించడం కంటే తన పత్రికను మూసివేసేందుకే ప్రాధాన్యమిస్తానని ఆయన ఒక సంపాదకీయంలో స్పష్టం చేశారు. అదే విధంగా, మన దేశాన్ని ఎమర్జెన్సీ రూపంలో దేశాన్ని బానిసత్వ అంధకారంలోకి నెట్టివేసినప్పుడు కూడా రామ్‌నాథ్ గోయెంకా నాటి పాలకులపై రాజీలేని పోరాటం చేశారు. ఎమర్జెన్సీ విధించి యాభై సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ ఏడాది జూన్‌లో దేశ ప్రజలు అందరూ ఆ చీకటి రోజులు గుర్తు చేసుకున్నారు'. బాగా చెప్పారు.

అయితే నేటి పత్రికా రంగంలో ఉన్న వాస్తవ పరిస్థితులు ఏమిటి? భారతదేశ ప్రముఖ వార్తా పత్రికలు భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రభవించినవే. ఆ మహోన్నత పోరాట లక్ష్యాలు, ఆదర్శాలతో స్ఫూర్తి పొందినవే. పత్రికారంగం పరిస్థితులకు అద్దం పట్టే గోది మీడియా (ప్రభుత్వ పక్షపాతంతో వ్యవహరించే పత్రికలు, ఛానెల్స్) అనే పదాన్ని సృష్టించవలసిన అవసరం 78 ఏళ్ల స్వతంత్ర భారతదేశం కల్పిస్తుందని నాటి త్యాగధనుల తరం ఊహించి ఉండదు. అసంఖ్యాక పాఠకులు, వీక్షకులు చదవడానికి, చూడడానికి తిరస్కరిస్తున్నప్పటికీ అనేక వార్తా పత్రికలు, టీవీ ఛానెల్స్ ప్రభుత్వ అండదండల పుణ్యమా అని ఇంకా పచ్చగా వర్ధిల్లుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు: 'రామ్‌నాథ్ గోయెంకా సదా సత్యం పక్షాన నిలబడ్డారు. తనను వ్యతిరేకిస్తున్నవారు ఎంత శక్తిమంతులు అయినప్పటికీ తన విధ్యుక్త ధర్మ నిర్వహణకే ఆయన అధిక ప్రాధాన్యమిచ్చారు'. పత్రికా వార్తలు ఒకప్పుడు ప్రజాసమస్యల పరిష్కారానికి దోహదం చేసేవిగా ఉండేవి. ఇప్పుడు భిన్నమైన వార్తలు పత్రికల గురించి వినవస్తున్నాయి. ఉదాహరణకు ఒక ఎడిటర్ గురించి వినవచ్చిన వార్తను చూడండి: తాను పనిచేస్తున్న పత్రిక యాజమాన్యంతో ఆయన కుదుర్చుకున్న కాంట్రాక్టు ముగిసేందుకు ఇంకా చాలా కాలం ఉంది. అయితే ఒక రోజున ఉన్న పాటుగా ఆయనకు మిగతా కాంట్రాక్టు కాలపు వేతన భత్యాల మొత్తానికి సంబంధించిన చెక్ అందింది. అదే రోజు సాయంత్రానికి బాధ్యతలను కొత్త ఎడిటర్‌కు అప్పగించి ఇంటికి వెళ్లిపోవాలని యాజమాన్యం నుంచి ఆదేశమూ జారీ అయింది. ఒక టీవీ యాంకర్‌కు విశేష వీక్షకాదరణ ఉన్నది. ఆయన పనిచేస్తున్న టీవీ ఛానెల్ యాజమాన్యం మారింది, ఆ యాంకర్‌ను ఆ సంస్థ నుంచి పంపించివేశారు. ఈ ఉదంతాన్ని అర్ధరాత్రి తిరుగుబాటుగా మీడియా వర్గాలలో చెప్పుకున్నారు. ఇంకా ఎంతోమంది ప్రముఖ పాత్రికేయులకు అంతకంటే దిగ్భ్రాంతికరమైన అనుభవాలు ఎదురయ్యాయి. గత పది సంవత్సరాలలో ప్రఖ్యాత పాత్రికేయులు ఎందరో తమ ఉద్యోగాన్ని కోల్పోయారు. ఇప్పటికీ వారిలో చాలామంది ఉద్యోగాన్వేషణలోనే ఉన్నారు! కొద్ది రోజుల క్రితం న్యూఢిల్లీలోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియాలో జరిగిన ఒక సమావేశం గురించి యశ్వంత్ సిన్హా ఒక ఆసక్తికరమైన విషయాన్ని చెప్పారు. ప్రెస్ క్లబ్ ఆహ్వానంపై సిన్హా అక్కడకు వెళ్లి ఒక ప్రసంగాన్ని వెలువరించారు. ప్రసంగం అనంతరం పాత్రికేయులతో ఆయన పిచ్చా పాటీ చేశారు. ఆ సందర్భంగా ఆయన తాను అప్పుడప్పుడు చేస్తున్న ప్రకటనల గురించి ఎలాంటి వార్తలు రావడం లేదని మృదువుగా మందలించారు. ఆయన మాటతో ప్రతి ఒక్కరూ మౌనం వహించారు. చివరకు ఒక యువ పాత్రికేయుడు ఇలా అన్నాడు: 'యశ్వంత్ సిన్హా గారూ, మీ ప్రకటనలపై నేను వార్తలు రాస్తాను. నేను గనుక ఉద్యోగాన్ని కోల్పోతే, నాకు మరెక్కడైనా ఒక ఉద్యోగాన్ని ఇప్పించగలరా?'. యశ్వంత్ సిన్హా దిగ్భ్రాంతి చెందారు.. తేరుకొని మెల్లగా ఆ పాత్రికేయుడుతో ఇలా అన్నారు: 'మీరు మీ ఉద్యోగాన్ని కాపాడుకోండి'.

# అయ్యో..రూపాయే!

**సరికొత్త రికార్డు కనిష్ఠానికి రూపాయి మారకం విలువ**

**ఒక్కరోజే 98 పైసల పతనం**

**తొలిసారిగా రూ.89 దాటిన డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు**



ముంబై: భారత కరెన్సీ సరికొత్త రికార్డు కనిష్ఠ స్థాయికి పతనమైంది. ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ శుక్రవారం ఏకంగా 98 పైసలు నష్టపోయి రూ. 89.66 వద్ద ముగిసింది. డాలర్–రూపీ ఎక్స్ఛేంజ్ రేటు రూ. 89 స్థాయిని దాటడం ఇదే తొలిసారి. అంతేకాదు, గడిచిన 3 ఏళ్లకు పైగా కాలంలో రూపాయికి ఇదే అతిపెద్ద ఒక్కరోజు క్షీణత. 2022 ఫిబ్రవరి 24న రూపాయి మారకం విలువ 99 పైసలు క్షీణించింది. రూపాయి మారకం విలువకు క్రితం ఆల్‌టైం ఇంట్రాడే కనిష్ఠం సెప్టెంబరు 30న రూ. 88.85 వద్ద నమోదు కాగా.. అక్టోబరు 14న రూ. 88.81 వద్ద క్రితం ఆల్‌టైమ్ ముగింపు నమోదైంది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు రూపాయి విలువ 4.6 శాతం మేర తగ్గింది. ఆసియాలోకెల్లా అత్యధికంగా తరిగిపోయిన కరెన్సీ మనదే.

దేశీయ దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ ఒక్కసారిగా పెరగడం

ఇరాన్ నుంచి చమురు కొనుగోలు చేస్తున్న ఓ భారత కంపెనీపై అమెరికా ఆంక్షలు విధించింది

అంతర్జాతీయంగా 6 ప్రధాన కరెన్సీలతో పోలిస్తే డాలర్ మళ్లీ బలపడటం. డాలర్ ఇండెక్స్ 100కు చేరుకుంది

టెక్నాలజీ షేర్లలో భారీగా అమ్మకాల కారణంగా దేశీయంగా, అంతర్జాతీయంగా ఈక్విటీ మార్కెట్లు నష్టాల్లో కొనసాగాయి

ట్రంప్ సుంకాలతో పెరిగిన వాణిజ్య సంబంధ అనిశ్చితులు, విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడుల నిరవధిక ఉపసంహరణ మన కరెన్సీపై గడిచిన కొన్ని నెలలుగా ఒత్తిడి పెంచాయి

గత నెల ఎగుమతులు 11 శాతానికి పైగా క్షీణించి, బంగారం దిగుమతులు భారీగా పెరగడంతో వాణిజ్య లోటు రికార్డు స్థాయికి పెరగడమూ కరెన్సీ మారకంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది

అమెరికా–భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం జాప్యమవుతుండటమూ ఇన్వెస్టర్లను కలవర పెడుతున్నది.

**త్వరలోనే రూ.90 దాటొచ్చు..**

రూపాయి మారకం విలువ మున్ముందు మరింత క్షీణించవచ్చని యా వెల్త్ గ్లోబల్ రీసెర్చ్ డైరెక్టర్ అనూజ్ గుప్తా అన్నారు. డిసెంబరులో ఫెడ్ రేట్లు మరింత తగ్గవచ్చన్న ఆశలు ఆవిరైపోతుండటంతో డాలర్ మళ్లీ పుంజుకుంటోందన్నారు. ఇప్పటికే 100కు చేరిన డాలర్ ఇండెక్స్ త్వరలో 102–103కు చేరుకోచ్చని, దేశీయంగా డాలర్–రూపీ ఎక్స్ఛేంజ్ రేటు త్వరలోనే రూ. 90కి చేరవచ్చని గుప్తా అభిప్రాయపడ్డారు.

# ఆట మధ్యలో రూల్స్ మార్చడం కుదరదు

**పీజీ మెడికల్ మేనేజ్‌మెంట్ కోటాలో 85% తెలంగాణ స్థానికులకు**

**ఇవ్వాలనిసవరణ తెచ్చిన ప్రభుత్వం**

**సదరు సవరణ ఈ ఏడాదికి వర్తించదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు**

**హైదరాబాద్, నవంబరు 21:** పీజీ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి అడ్మిషన్ల ప్రక్రియ మొదలైన తర్వాత మధ్యలో నిబంధనలు మార్చడం సరికాదని హైకోర్టు పేర్కొంది. ఆట మొదలయ్యాక మధ్యలో రూల్స్ మార్చడం కుదరదు అని స్పష్టం చేసింది. ప్రైవేటు, అన్‌ఎయుడెడ్, మైనారిటీ, నాన్‌మైనారిటీ, పీజీ మెడికల్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటాలోని సబ్ కేటగిరి–1లో 85% సీట్లు తెలంగాణ స్థానికులకు ఇవ్వాలని ఈనెల 3న ఇప్పటికే ఉన్న రూల్స్‌కు సవరణ చేస్తూ సర్కారు జీవో జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ అన్‌ఎయిడెడ్, నాన్‌మైనారిటీ ప్రొఫెషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ (రెగ్యులేషన్ ఆఫ్ అడ్మిషన్స్ ఇన్‌టు పోస్ట్ గ్రాడ్యుయేషన్ మెడికల్ అండ్ డెంటల్ ప్రొఫెషనల్ కోర్సెస్) రూల్స్ – 2017కు తాజా జీవో 200 ద్వారా సవరణ చేసింది. కాగా పీజీ మెడికల్ కోర్సుల్లో అడ్మిషన్ల ప్రక్రియ గత నెల 4వ తేదీనే ప్రారంభమైందని.. అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ఈనెల 3న ఇప్పటికే ఉన్న రూల్స్‌కు సవరణ చేస్తూ జీవో జారీచేయడం చెల్లదని పేర్కొంటూ ఇతర రాష్ట్రాలకు చెందిన పీజీ మెడికల్ అభ్యర్థులు స్వరూప్ మరికొంత ˇమంది హైకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లపై చీఫ్ జస్టిస్ అపరేశ్‌కు మార్ సింగ్, జస్టిస్ మొహియు ద్దీన్‌ల ధర్మాసనం విచారణ చేపట్టిం ది. ప్రాథమికంగా పరిశీలిస్తే అడ్మిషన్ల ప్రక్రియ మొదలైన తర్వాత సవరణ జీవో తెచ్చారని పేర్కొంది. మధ్యలో రూల్స్ మార్చడం చెల్లదు కాబట్టి.. ప్రస్తుతం కొనసాగుతున్న 2025–26 విద్యాసంవత్సరానికి సవరణ జీవో 200 వర్తించదని పేర్కొంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభు త్వం, కాళోజీ హెల్త్ వర్సిటీకి నోటీ సులు జారీచేసింది. ధర్మాసనం తదుపరి విచారణను జనవరి 19కి వాయిదా వేసింది. హైదరాబాద్ నల్లకుంటలోని హిందీ మహావి ద్యాలయ కళాశాల ను అటానమస్ కాలేజీలో జాబితా లో చేర్చి.. పీజీ, యూజీ కోర్సుల్లో ప్రవేశాలకు అనుమతించాలని పేర్కొంటూ హైకోర్టు గతంలో ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను అమలు చేయలేదని.. తమ కాలేజీని అటానమస్ జాబితాలో చేర్చలేదని పేర్కొంటూ హిందీ మహావిద్యాల య సంస్థ హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం.. వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని పేర్కొంటూ ఓయూ రిజిస్ట్రార్ డాక్టర్ గడ్డం నరేశ్‌రెడ్డికి ఫారం–1 నోటీసు జారీచేస్తూ విచారణను వాయిదా వేసింది.

# రహదారులపై విపత్తుల పగ!

- రాష్ట్రంలో రహదారులకు వరదలు, తుఫాన్ల దెబ్బ
- జగన్ హయాంలో ఐదేళ్లు దారులన్నీ ధ్వంసమే - కనీస నిర్వహణకు నోచుకోక నరకానికి నకళ్లు
- వివిధ పథకాలకింద వచ్చిన నిధులూ మళ్లింపు - గోతుల్లేని రోడ్లకు కూటమి సర్కారు ప్రాధాన్యం
- ఏడాదిలోనే గుంతలు పూడ్చేందుకు 2 వేల కోట్లు - అంతలోనే వర్షాలు, తుఫాన్లతో దారులకు దెబ్బ
- వాటిని బాగుచేసేలోపే మళ్లీ 'మొంథా' విలయం - దెబ్బతిన్న 3,388 వంతెనలు, 31వేల కి.మీ రోడ్లు
- తక్షణ మరమ్మతులకు 1,700 కోట్లు అవసరం - పూర్తిగా బాగుకు రూ.6,150 కోట్లు కావాలి



**అమరావతి :** డబ్బు కట్టి ప్రయాణించే టోల్ రోడ్లను పక్కన పెట్టి... ఇతర రోడ్లపై సాఫీగా ప్రయాణం సాగుతోందంటే వాళ్లు అదృష్టం చేసుకున్నట్లే! 'ఆహా ఏమి ఈ భాగ్యం' అని మురిసిపోవాల్సిందే! అవును... రాష్ట్రంలో రహదారుల పరిస్థితి ఇలాగే ఉంది. రాష్ట్రంలో 31వేల కిలోమీటర్ల పరిధిలో గడబిడగా సాగే గతుకుల ప్రయాణమే! కూటమి సర్కారు వచ్చీ రాగానే రూ. 2000 కోట్ల ప్రత్యేక నిధులతో గుంతలు పూడ్చే పనులు చేపట్టింది. ఆ పనులు పూర్తయి, కుదురుకునేలోపే వర్షాలు, తుఫానులు రోడ్లను తుడిచిపెట్టేశాయి. ఫలితంగా రోడ్ల పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. ఇక రహదారి వంతెనలు మరీ ఘోరంగా మారాయి. ప్రభుత్వం తక్షణమే రూ. 1700 కోట్లు ఖర్చుపెడితేనే దారులు గాడిన పడతాయి. శాశ్వత ప్రాతిపదికన మరో రూ. 6150 కోట్లు వ్యయం చేస్తే తప్ప ధ్వంసమైన రోడ్లు పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వచ్చే అవకాశం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా 8 వేల కిలో మీటర్ల రహదారుల నిర్వహణ చేపట్టాలి. ఇందుకోసం ఏటా రూ. 2వేల కోట్లపైనే ఖర్చవుతుంది. కానీ, జగన్ సర్కారు రహదారుల నిర్వహణను పూర్తిగా వదిలేసింది. దీంతో రహదారుల పరిస్థితి ఘోరంగా మారింది. వర్షాలు, తుఫానులకు రోడ్లు దెబ్బతినడం ఒక ఎత్తయితే, నిర్వహణ లేక గోతులు పడి ఘోరంగా ధ్వంసం కావడం మరో ఎత్తు. రహదారుల నిర్వహణకు కేంద్రం నాలుగు పథకాల కింద ఇచ్చిన రూ. 3200 కోట్లను కూడా జగన్ సర్కారు దారిమళ్లించింది. దీంతో పరిస్థితి మరింతగా దిగజారిపోయింది. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని 2023లో బ్యాంక్ ఆఫ్ బరోడా నుంచి రూ. 2 వేల కోట్ల అప్పు తెచ్చి 2800 కిలోమీటర్ల పరిధిలో గుంతలు పూడ్చే పనులు చేపట్టారు. అది కూడా వాహనదారులు పెట్రోల్, డీజిల్‌పై ప్రభుత్వానికి చెల్లించే 2 రూపాయల రహదారి భద్రత సెస్‌ను బ్యాంక్‌లో తాకట్టు పెట్టి రుణం తీసుకొచ్చారు. ఆ రుణంతో వేసిన రహదారులు ఎనిమిది నెలలు కూడా ఉండలేదు. ఆర్ఐడీఎఫ్, ఎన్డీబీ, ఎస్‌డీఆర్ఎఫ్, ఇతర స్కీమ్‌ల కింద ఐదేళ్లలో రూ. 12వేల కోట్లపైనే వచ్చాయి. వాటిని జగన్ సర్కారు రోడ్లపై కన్నా ఇతర బటన్ నొక్కుడు పథకాలపై ఖర్చుపెట్టింది. కూటమి సర్కారు వచ్చే నాటికి ఆర్అండ్‌బీలో కాంట్రాక్టర్లకు చెల్లించే బకాయిలు రూ. 2300 కోట్లు ఉన్నాయి. ఇక కొత్త పనులు చేయడానికి, రహదారుల నిర్వహణకు ఆర్అండ్‌బీ వద్ద దమ్మిడి కూడా లేదు. రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఆర్డీసీ) నిధులు కూడా ఖాళీ అయ్యాయి. అయినప్పటికీ కూటమి సర్కారు రహదారుల నిర్వహణకు తొలి ప్రాధాన్యత ఇచ్చింది. ఇతర స్కీమ్‌లు, పద్దుల కింద ఉన్న నిధుల్లో నుంచి 2000 కోట్లు ఆర్అండ్‌బీకి ఇచ్చింది. ఏడాది కాల వ్యవధిలో 7800 కిలోమీటర్ల పరిధిలో గుంతలను పూడ్చేసింది. బిల్లుల చెల్లింపు విషయంలో ప్రభుత్వం భరోసా ఇచ్చిన తర్వాతే.... కాంట్రాక్టర్లు ఈ పనులు చేసేందుకు ముందుకు వచ్చారు. ఇప్పటి వరకు 1600 కోట్లపైనే పాత బకాయిలను ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో కాంట్రాక్టర్లు ఆర్అండ్‌బీ వర్క్‌లు చేసేందుకు మళ్లీ ఆసక్తిచూపుతున్నారు. ప్రభుత్వం ఏడాదంతా కష్టపడి రహదారులపై గుంతలు పూడుస్తున్న క్రమంలోనే... రాష్ట్రంలో జూలై నుంచి కురిసిన భారీ వర్షాలకు పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. వర్షాల కారణంగా సెప్టెంబరు వరకు 1800 కిలోమీటర్ల మేర జిల్లా ప్రధాన, రాష్ట్ర ప్రధాన రహదారులు దెబ్బతిన్నాయి. వాటిపై గుంతలు పూడ్చి ప్రయాణాలకు అనుగుణంగా మార్చేందుకు ప్రభుత్వం 670 కోట్లు ఖర్చుచేసేందుకు టెండర్‌లు పిలిచింది. వర్క్‌లు కూడా జరుగుతున్న దశలో మళ్లీ మొంథా తుఫాను విరుచుకుపడింది. దీని దెబ్బకు రాష్ట్రంలో మరో 31వేల కిలోమీటర్ల గ్రామీణ, జిల్లా, రాష్ట్ర ప్రధాన రహదారులు... 3388 వంతెనలు ధ్వంసం అయ్యాయి. 838 వంతెనలు మరమ్మతులకు సాధ్యంకానంతగా దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు తాత్కాలికంగానే రూ. 1700 కోట్లు ఖర్చవుతుందని ఆర్అండ్‌బీ ప్రభుత్వానికి నివేదించింది. 4229 కిలోమీటర్ల రోడ్లు మరమ్మతులకు కూడా వీలుకానంతగా ధ్వంసమయ్యాయి. వాటి పునర్ నిర్మాణానికి కనీసం రూ. 2300 కోట్లు కావాలని ఆర్అండ్‌బీ సర్కారుకు ఇచ్చిన నివేదికలో వెల్లడించింది. మరమ్మతులకు వీలుకానంతగా దెబ్బతిన్న వంతెనల నిర్మాణానికి మరో 3,850 కోట్ల నిధులు అవసరమని పేర్కొంది. దీనికి 16వ ఆర్థిక సంఘం నిధులను ఉపయోగించుకోవాలని ఆర్అండ్‌బీ ప్రతిపాదించింది.

# దుబాయ్ ఎయిర్‌షోలో కూలిన తేజస్

**ప్రదర్శన చివరి రోజు ఘటన..**



న్యూఢిల్లీ, నవంబరు 21: ప్రపంచంలోనే అతిపెద్దదైన, దుబాయ్ వేదికగా జరుగుతున్న ఎయిర్ షోలో చివరిరోజు ఘోర ప్రమాదం సంభవించింది. భారత వాయుసేనకు చెందిన తేలికపాటి యుద్ధవిమానం తేజ్‌స–ఎమ్‌కే1 కూలిపోయింది. అల్ మక్తూమ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గాల్లోకి లేచిన తేజస్, నింగిలో విన్యాసాలు చేస్తుండగానే నేరుగా కిందికి జారింది. ప్రదర్శనను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో హాజరైన జనం చూస్తుండగానే ఆ యుద్ధ విమానం నేలను తాకి పేలిపోయింది. ఈ ఘటనలో పైలట్ తీవ్రగాయాలతో మృతిచెందినట్లు భారత వాయుసేన ప్రకటించింది. పైలట్ కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొంది. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేస్తామని తెలిపింది. హాల్ అభివృద్ధి చేసిన సింగిల్ సీటర్ లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట(ఎల్‌సీఏ) ఇది. నెగెటివ్ జీ–ఫోర్స్ (గురుత్వాకర్షణకు వ్యతిరేక దిశలోని శక్తి) టర్న్ నుంచి యుద్ధవిమానాన్ని వెనక్కి మళ్లించే క్రమంలో పైలట్ విఫలమవ్వడంతోనే ఈ ప్రమాదం సంభవించినట్లు భావిస్తున్నారు. దుబాయ్ కాలమానం ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 2:15 గంటలకు ఈ ఘటన జరిగింది. 2001 జనవరి 4న తేజస్ మొదటిసారి గాల్లోకి లేచాక అంటే గత 24 ఏళ్లలో ఈ తేలికపాటి యుద్ధ విమానాలు కూలిపోవడం ఇది రెండోసారి. గత ఏడాది మార్చి 12న.. త్రివిధ దళాల ఆధ్వర్యంలో శిక్షణా విన్యాసాలు నిర్వహిస్తుండగా పోఖ్రాన్‌కు 100 కి.మీ దూరంలోని రాజస్థాన్ జైసెల్మేర్‌లోని జనావాసాల సమీపంలో తేజస్ కూలిపోయింది. పారాచూట్ ద్వారా బయటపడటంతో పైలట్ ప్రాణాలు దక్కాయి. నవంబరు 17న మొదలైన దుబాయ్ ఎయిర్ షో శుక్రవారమే ముగిసింది. దుబాయ్ ఎయిర్ షోలో తేజస్ నుంచి ఆయిల్ లీక్ అవుతున్నట్లుగా సామాజిక మాధ్యమాల కేంద్రంగా పాక్ వీడియోలు షేర్ చేసింది. అలాంటిదేమీ లేదని కేంద్రం గురువారమే స్పష్టం చేసింది. అయితే ఆ మర్నాడే.. అంటే శుక్రవారమే ఎయిర్ షోలో తేజస్ కూలిపోవడంతో 'అయిల్ లీకేజీ' వార్తల వెనుక వాస్తవం ఏమిటి? అనేది ఆసక్తికరంగా మారింది. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఫ్యాక్ట్ చెక్ బృందం ప్రకారం.. తేజస్ నుంచి ఏ దశలోనూ ఆయిల్ లీకేజీ జరగలేదు. వీడియోల్లో తేజస్ ల్యాండింగ్ వీల్స్ వద్ద కనిపిస్తున్న ద్రవం.. విమానం టేకాఫకు ముందు సహజంగా నిర్వహించే డ్రెయినింగ్ ప్రక్రియలో భాగంగా బయటపడిందేనని పీఐబీ బృందం పేర్కొంది. తేజ్‌సలో ఎలాంటి సాంకేతిక లోపం తలెత్తలేదని పీఐబీ బృందం స్పష్టం చేసింది. ఈ క్రమంలో ప్రజలకు కేంద్ర సర్కారు కీలక సూచన చేసింది. దేశ రక్షణ సామర్థ్యంపై అనుమానాలను రేకెత్తించేలా కొందరు ఉద్దేశపూర్వకంగా ఇలా తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారని, ఇలాంటివి షేర్ చేసేముందు వాస్తవాలు నిర్ధారించుకోవాలని సూచించింది. ఎయిర్ షో విన్యాసాల్లో భాగంగా తేజస్ పైలట్ 'బారెల్ రోల్' అనే విన్యాసాన్ని ప్రదర్శిస్తుండగా ప్రమాదం సంభవించింది. బారెల్ రోల్‌లో భాగంగా విమానం గాల్లోనే నిలువుగా 360 డిగ్రీలు చుడుతుంది. ఇలా గిరగిరా తిరగడం సంక్లిష్టమైన ప్రక్రియ కానప్పటికీ ఈ విన్యాసంలో పైలట్ క్షణకాలం తలకిందులుగా ఉంటాడు. శుక్రవారం ఎయిర్ షోలో భాగంగా పైలట్.. ఈ కచ్చితమైన లూప్‌నకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో మొదట పైకి ఎగసి.. తర్వాత తలకిందులుగా వెళ్లి.. మళ్లీ పైకి ఎగిసే క్రమంలో ప్రమాదం సంభవించింది. విమానాన్ని మళ్లీ పైకి లేపే క్రమంలో వేగం సరిపోకపోవడంతోనే కూలిపోయి ఉండొచ్చునని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇంజిన్‌లో మంటలు చెలరేగడం వల్లే కూలిపోయి ఉండొచ్చునని భావిస్తున్నారు.

# రూ.5 లక్షల కోట్ల భూ కుంభకోణం!

**పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణ ముసుగులో రేవంత్‌రెడ్డి గ్యాంగ్ స్కాం**

**9,292 ఎకరాలను అతి తక్కువ ధరకు కట్టబెట్టి రియల్ ఎస్టేట్ చేసే ప్రయత్నం**

**సీఎం సోదరులు, సన్నిహితులు ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్నారు**

**వచ్చేది మా ప్రభుత్వమే.. భూముల్ని తిరిగి వెనక్కి తీసుకొంటాం: కేటీఆర్**

**హైదరాబాద్, నవంబరు 21:** పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణ పేరుతో రేవంత్ ప్రభుత్వం భారీ భూ కుంభకోణానికి తెరలేపిందని కేటీఆర్ ఆరోపించారు. పరిశ్రమల కోసం గతంలో ప్రభుత్వాలు కేటాయించిన వేలాది ఎకరాల భూముల్ని అతి తక్కువ ధరకు తీసుకొని.. తమ రియల్ ఎస్టేట్ కోసం వినియోగించే యత్నం జరుగుతోందన్నారు. తద్వారా రేవంత్‌రెడ్డి అండ్ గ్యాంగ్ రూ.5 లక్షల కోట్ల భూ కుంభకోణానికి పాల్పడబోతోందని తెలిపారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తెచ్చిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ (హెచ్‌ఐఎల్ టీపీ) ప్రజా ప్రయోజన పాలసీ కాదని, దేశంలోనే అతిపెద్ద భూ కుంభకోణమని ఆరోపించారు. పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణ ముసుగులో సీఎం రేవంత్‌రెడ్డి తన అనుయాయులకు తక్కువ ధరకు కట్టబెట్టి.. భూ కుంభకోణానికి తెరలేపారన్నారు. బాలానగర్, జీడిమెట్ల, సనత్‌నగర్, అజామాబాద్ సహా హైదరాబాద్‌లోని కీలకమైన పారిశ్రామిక క్లస్టర్లలో ఉన్న 9,292 ఎకరాల విలువైన భూమిని క్రమబద్ధీకరించడానికి ఈ పాలసీ ద్వారా ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఈ భూముల మార్కెట్ విలువ ప్రస్తుతం ఎకరాకు రూ.40 కోట్ల నుంచి రూ.50 కోట్ల వరకు ఉందని, దీని మొత్తం విలువ రూ.4 లక్షల కోట్ల నుంచి రూ.5 లక్షల కోట్ల మధ్య ఉంటుందని పేర్కొన్నారు. కానీ, రేవంత్‌రెడ్డి సర్కారు ఈ భూములను ప్రభుత్వ విలువలో కేవలం 30 శాతానికే అప్పగించాలని చూస్తోందని ధ్వజమెత్తారు.

**ఎవరికి లాభం చేకూర్చడానికి?**

బీఆర్ఎస్ ప్రభుత్వం అజామాబాద్ పారిశ్రామిక భూములను క్రమబద్ధీకరించినప్పుడు ఎస్ఆర్‌వో రేట్ల కంటే 100 శాతం నుంచి 200 శాతం అధికంగా వసూలు చేసేలా చట్టం చేసిందని కేటీఆర్ తెలిపారు. మార్కెట్ ధరలు.. ఎస్ఆర్‌వో విలువ కంటే నాలుగైదు రెట్లు ఎక్కువగా ఉన్నాయని, అలాంటిది కాంగ్రెస్ సర్కారు కనీసం ఎస్ఆర్‌వోను కూడా పూర్తిగా వసూలు చేయడం లేదని అన్నారు. ఎవరికి లాభం చేకూర్చడానికి ఈ పని చేస్తున్నారని ప్రశ్నించారు. హెచ్‌ఐఎల్‌టీపీ పాలసీని ప్రభుత్వం ఆమోదించే వేగం, ఏడు రోజుల్లో దరఖాస్తులు, ఏడు రోజుల్లో ఆమోదాలు, 45 రోజుల్లో పూర్తి క్రమబద్ధీకరణ చేయాలని చెప్పడంపై అనుమానం కలుగుతోందన్నారు. లక్షల కోట్ల విలువైన భూముల అంశంలో ఎందుకీ తొందర? ఎందుకీ వేగవంతమైన ప్రక్రియ? అని నిలదీశారు. "ముంబై లాంటి మెట్రో నగరాల్లో ప్రభుత్వాలు ఇలాంటి భూములను వేలం వేసి.. ప్రజల ఆస్తిని ప్రభుత్వ ఖజానాకు చేరుస్తుంటే.. ఇక్కడ మాత్రం అప్పనంగా ప్రైవేట్ వ్యక్తుల లబ్ధి కోసం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఈ అంశంపై బీజేపీ నేతలు స్పందించాలి. కాంగ్రెస్, బీజేపీ మధ్య అక్రమ రాజకీయ సంబంధం లేకుంటే రూ.5 లక్షల కోట్ల భూ కుంభకోణానికి జరుగుతున్న ప్రయత్నాన్ని అడ్డుకోవాలి" అని కేటీఆర్ అన్నారు.

**ఇప్పటికే సీఎం సోదరుల ఒప్పందాలు..**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర పాలన కంటే తానొక ఏజెంటులాగా రియల్ ఎస్టేట్ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని కేటీఆర్ అన్నారు. సీఎం చుట్టూ భూ డీలర్లు ఉన్నారని, సీఎం సోదరులు, సన్నిహితులు, మధ్యవర్తులు ఇప్పటికే ఈ భూముల కోసం ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఆరోపించారు. అందుకే పాలసీ అమలుకు తొందర పెడుతున్నారని చెప్పారు. పరిశ్రమలకు కేటాయించిన భూములు వినియోగంలో లేనప్పుడు.. అందులో కనీసం 50 శాతం భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, మిగతా భూములను మార్కెట్ విలువ ఆదారంగా ధర నిర్ణయించి క్రమబద్ధీకరించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి, శ్మశాన వాటికలకు కూడా భూమి దొరకని నగరంలో.. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలనే ప్రయత్నాన్ని రేవంత్‌రెడ్డి మానుకోవాలని, కొత్తగా తెచ్చిన ఈ పాలసీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ భూములను ఎవరూ కొనవద్దన్నారు. "హెచ్‌ఐఎల్‌టీపీ కింద ఒప్పందాలు కుదుర్చుకునే వారిని ముందుగానే హెచ్చరిస్తున్నా. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. మీరు ఈ పాలసీ కింద భూమి కొనుగోలు చేస్తే నష్టపోతారు. పారిశ్రామికవేత్తలు, డెవలపర్లు భవిష్యత్తులో నష్టపోవాల్సివస్తుంది. మేం రాగానే ఆ భూమిని తిరిగి తీసుకుంటాం.. క్రమబద్ధీకరణను రద్దు చేస్తాం. దీనిపై పూర్తివిచారణ జరిపి కుంభకోణంలో ఉన్న ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకుంటాం. ఎవరినీ వదిలిపెట్టం" అని కేటీఆర్ హెచ్చరించారు.

**ఈ-కార్ రేసు కేసులో ఏమీ లేదని రేవంత్‌రెడ్డికీ తెలుసు..**

ఫార్ములా ఈ–కార్ రేసు కేసులో ఏమీ లేదని కేటీఆర్ అన్నారు. ఈ విషయం సీఎం రేవంత్‌రెడ్డికి కూడా తెలుసునన్నారు. తన అరెస్ట్ జరగదని, అరెస్ట్ చేసే ధైర్యం రేవంత్‌కు లేదని చెప్పారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, చేసుకుపోనివ్వాలని వ్యాఖ్యానించారు. తాను ఏ తప్పు చేయలేదని, ఈ విషయాన్ని ఎప్పటినుంచో చెబుతున్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలకు భయపడే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ జాయింట్ వెంచర్ ప్రభుత్వం నడుస్తోందని, దేశంలోనే ఇంత అక్రమ బంధం ఎక్కడా ఉండదని విమర్శించారు.

**కడియంను కాపాడే ప్రయత్నం జరుగుతోంది**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో విచిత్ర రాజకీయాలు చేస్తోందని కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరిని సాంకేతికంగా సాకులు చూపించి కాపాడేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్నారు. మరో ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో రాజీనామా చేయించి.. ఆయనకు ఇబ్బంది కలగకుండా చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ గుర్తుపై సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేసి దొరికిపోయిన దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడితే పరువు పోతుందని రాజీనామా చేసినట్లు చూపుతున్నారని విమర్శించారు.

# రాజీనామా బాటలో దానం

- కాంగ్రెస్ అధిష్ఠానం అనుమతి కోసమే ఢిల్లీకి! - పార్టీ పెద్దలు అంగీకరిస్తే పదవికి రాజీనామా
- ఫిరాయింపుపై విచారణ జరిగితే వేటే! - అందుకే రాజీనామా యోచనలో నాగేందర్
- మళ్లీ ఖైరతాబాద్ టికెట్ ఇవ్వాలని వినతి! - గెలిచొస్తా.. మంత్రి పదవివ్వాలని ప్రతిపాదన?
- అధిష్ఠానానికి మరో 3 ప్రతిపాదనలు కూడా..- కడియం శ్రీహరి విషయంలో తర్జనభర్జనలు
- ఆయనతోనూ రాజీనామా చేయించే యోచన? - స్పీకర్‌ను కలిసి మరింత గడువు కోరిన కడియం



**హైదరాబాద్/న్యూఢిల్లీ, నవంబరు 21:** ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడమే మంచిదని దానం నాగేందర్ భావిస్తున్నారా? పార్టీ ఫిరాయింపు పిటిషన్‌పై విచారణ దాకా వెళ్లకూడదని అనుకుంటున్నారా? అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకొని, ఖైరతాబాద్ టికెట్‌పై హామీ తీసుకునేందుకే ఢిల్లీ వెళ్లారా? కాంగ్రెస్ పెద్దలు అనుమతి ఇవ్వగానే రాజీనామా చేస్తారా? కడియం శ్రీహరి సైతం అదే బాటలో ఉన్నారా..? అంటే కాంగ్రెస్ వర్గాలు అవుననే అంటున్నాయి. ఈ అంశంపై పార్టీలో జోరుగా చర్చ నడుస్తోంది. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి, కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ కేటీఆర్ తదితరులు దాఖలు చేసిన పిటిషన్లపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ విచారణ జరుపుతున్న సంగతి తెలిసిందే. గురువారం నాటికి దానం నాగేందర్, కడియం శ్రీహరి మినహా మిగిలిన 8మంది ఎమ్మెల్యేల పిటిషన్లపై విచారణను పూర్తి చేశారు. అనర్హత పిటిషన్లపై ఈ నెల 23కల్లా వివరణ ఇవ్వాల్సిందిగా గురువారం దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు స్పీకర్ మరోసారి నోటీసులు జారీ చేశారు. అయితే, నోటీసులు అందుకున్న రోజే దానం కాంగ్రెస్ పెద్దలను కలిసేందుకు ఢిల్లీ వెళ్లారు. ఫిరాయింపు పిటిషన్లపై విచారణ దాకా వెళ్లకుండా, రాజీనామా చేయడమే మేలన్న భావనలో ఉన్న ఆయన.. అధిష్ఠానం అనుమతి కోసమే ఢిల్లీకి వెళ్లినట్లు సమాచారం.

**అక్కడి దాకా వెళ్తే వేటే..!**

విచారణ పూర్తయిన 8 మంది ఎమ్మెల్యేలతో పాటు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకూ స్పీకర్ నోటీసులు ఇచ్చినా.. వివరణ ఇచ్చేందుకు వారు గడువు అడిగి తీసుకున్నారు. నాలుగు వారాల్లో అనర్హత పిటిషన్లపై విచారణ పూర్తి చేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించడంతో పిటిషన్లపై ఈ నెల 23కల్లా వివరణ ఇవ్వాలంటూ దానం, కడియంకు స్పీకర్ మళ్లీ నోటీసులు జారీ చేశారు. అయితే బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన దానం.. లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. దీంతో ఆయన పార్టీ మారినట్లుగా స్పష్టమైన ఆధారం ఉన్నట్లయింది. తనపై విచారణ కొనసాగితే అనర్హత వేటు పడే అవకాశం ఉందని, అంతవరకూ వెళ్లకుండా తన పదవికి రాజీనామా చేయాలని దానం భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన పలు ప్రతిపాదనలతో ఢిల్లీ వెళ్లారని అంటున్నాయి. ఏప్రిల్‌లో ఖాళీ కానున్న రాజ్యసభ సీటును తనకు కేటాయించడం లేదా ఎమ్మెల్సీని చేసి మంత్రివర్గంలో చోటు కల్పించడం లేదా క్యాబినెట్ హోదాలో నామినేటెడ్ పదవి ఇవ్వడం వంటి ప్రతిపాదనలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఖైరతాబాద్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని, గెలిచాక మంత్రివర్గంలో చోటు కల్పించాలన్న ప్రతిపాదన కూడా ఉన్నట్లు చెబుతున్నారు. గతంలో కాంగ్రెసలోనే మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న దానం.. తనకున్న పాత పరిచయాలతో అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారని అంటున్నారు. అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగానే దానం తన పదవికి రాజీనామా చేస్తారని పేర్కొంటున్నారు. వెంటనే అనుమతి వస్తే.. ఒకటి, రెండు రోజుల్లోనే రాజీనామా చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఒకవేళ అధిష్ఠానం సమయం తీసుకుంటే.. దానం స్పీకర్‌ను కలిసి వివరణ ఇచ్చేందుకు మరికొంత గడువు కోరే అవకాశం ఉందని చెబుతున్నారు.

**కడియం పరిస్థితి ఏంటి..?**

కడియం శ్రీహరి విషయంలోనూ కాంగ్రెస్ నేతలు సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన కడియం శ్రీహరి.. లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన తన కూతరు కావ్యకు మద్దతుగా ప్రచారం చేశారు. కావ్య నామినేషన్ పత్రాల్లో ఆమె అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ సంతకం కూడా చేసినట్లు సమాచారం. కడియంపై అనర్హత పిటిషన్‌లో ఇది బలమైన ఆధారంగా మారనున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో స్పీకర్ నోటీసులకు వివరణ ఇచ్చి, విచారణలో పాల్గొనడమా? లేక ఆయనతోకూడా రాజీనామా చేయించి ఉప ఎన్నికలను ఎదుర్కొనడమా? అన్నదానిపై కాంగ్రెస్ వర్గాలు తర్జనభర్జన పడుతున్నట్లు తెలిసింది. కడియం కూడా రాజీనామా చేయక తప్పదన్న ప్రచారం జరుగుతోంది.

**స్పీకర్‌ను సమయం కోరిన కడియం**

అనర్హత పిటిషన్‌పై వివరణ ఇచ్చేందుకు మరికొంత గడువు కావాలని కడియం శ్రీహరి స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను కోరారు. స్పీకర్‌ను శుక్రవారం ఆయన నివాసంలో కలిసిన కడియం శ్రీహరి.. అఫిడవిట్లకు సంబంధించిన డాక్యుమెంట్లు సిద్ధం చేసుకోవాల్సి ఉందని, వివరణ ఇచ్చేందుకు మరికొంత సమయం ఇవ్వాలని కోరారు. తన వినతి పట్ల స్పీకర్ సానుకూలంగా స్పందించినట్లు కడియం తెలిపారు.

# పీపీపీ కాలేజీల నియంత్రణ సర్కారుదే

**కొత్త మెడికల్ కాలేజీలపై సీఎం స్పష్టీకరణ**

**నాణ్యమైన వైద్య సేవలకే పీపీపీ విధానం**

**ఒక్కో మెడికల్ కాలేజీకి 50 ఎకరాలు.. 25 ఎకరాల్లో కాలేజీ, ఆస్పత్రి**

**25 ఎకరాల్లో పారా మెడికల్ , నర్సింగ్.. పేదలకు ఉచితంగా 70% పడకలు**


**యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్‌తో తగ్గనున్న వైద్య భారం.. సమీక్షలో చంద్రబాబు**



**అమరావతి, నవంబరు 21:** పీపీపీ పద్ధతిలో కొత్తగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీలపై పర్యవేక్షణ, అజమాయిషీ రాష్ట్ర ప్రభుత్వానిదేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం సచివాలయంలో ఆయన ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించారు. మెడికల్ కాలేజీల నిర్మాణం, కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్సల్ హెల్త్ స్కీమ్ తదితర అంశాలపై అధికారులతో సీఎం సుదీర్ఘంగా చర్చించారు. పేదలకు ఉచితంగా, మెరుగైన సేవలు అందించేందుకు మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. పీపీపీ తొలి విడతలో చేపడుతున్న ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందులలోని మెడికల్ కాలేజీల నిర్మాణ ప్రక్రియపై ఆయన ఆరాతీశారు. ప్రస్తుతం టెండరు ప్రక్రియలోభాగంగా నాలుగు దశలు దాటామని, వచ్చే నెలాఖరు నాటికి పూర్తి చేస్తామని అధికారులు వివరించారు. మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని, దానివల్ల నగరాలు, పట్టణ ప్రాంతాలకే పరిమితమైన ఆధునిక వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రాంతాలకూ అందుతాయని వివరించారు. ప్రజలకు, విద్యార్థులకు మెడికల్ కాలేజీలతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ఒక్కో మెడికల్ కాలేజీ కోసం 50 ఎకరాలు కేటాయించామని, ఇందులో 25 ఎకరాల్లో మెడికల్ కాలేజీ, దానికి అనుబంధంగా ఆస్పత్రి నిర్మాణం జరిగితే, మిగతా 25 ఎకరాల్లో నర్సింగ్, పారా మెడికల్, డెంటల్ ఆయుర్వేదం, వెల్‌నెస్ సెంటర్, యోగా కేంద్రాలు ఏర్పాటు చేసి అన్నింటినీ అనుసంధానించాలని సీఎం సూచించారు. మెడికల్ కాలేజీల అనుబంధ ఆస్పతుల్లో 70 శాతం పడకలు పేదలకు ఉచితంగా కేటాయిస్తామని, వైద్య సేవలు కూడా ఉచితంగానే అందుతాయని వివరించారు. దేశవ్యాప్తంగా వివిధ నమూనాల్లో నిర్వహిస్తున్న ఆస్పత్రులపై అధ్యయనం చేయాలని సూచించారు. ప్రభుత్వ ప్రమాణాలు, నీతీ ఆయోగ్ మార్గదర్శకాల ప్రకారం వైద్య కళాశాలలు పనిచేసేలా చూడాలని, ఉత్తమ కార్యాచరణ కలిగిన వాటికి రేటింగ్ ఇవ్వాలని అధికారులకు నిర్దేశించారు. సంజీవని గేమ్ చేంజర్..: కుప్పంలో ప్రయోగాత్మకంగా అమలుచేస్తున్న సంజీవని ప్రాజెక్ట గేమ్ చేంజర్‌గా మారనుందని, ఆరోగ్య రంగంలో దేశం మొత్తానికి ఓ దిక్సూచిలా ఈ ప్రాజెక్టు నిలవనున్నదని సీఎం అన్నారు. ఈ విధానంలో డిజిటల్ హెల్త్ రికార్డులు నిర్వహించడం ద్వారా ప్రజారోగ్యాన్ని పర్యవేక్షిస్తామని వివరించారు. కుప్పంలో 3.38 లక్షల మందికి సంబంధించిన ఆరోగ్య వివరాలను సేకరించాలని చంద్రబాబు సూచించగా, కుప్పంలో రిజిస్టర్ అయిన ప్రజలకు పరీక్షలు నిర్వహించి వ్యాధుల ప్రొఫైల్స్ సిద్ధం చేస్తున్నామని, 49 వేల మంది డేటాను సేకరించామని అధికారులు తెలిపారు. జనవరి 1నుంచి చిత్తూరు జిల్లా మొత్తానికి ప్రాజెక్టును వర్తిస్తున్నట్టు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టును విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని బాబు ఆదేశించారు.

**ఏప్రిల్ నుంచి యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్..**

యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ విధానాన్ని 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తీసుకురావాలని చంద్రబాబు ఆదేశించారు. ప్రస్తుతం 12 లక్షల క్లయిమ్‌లు ఆస్పత్రుల నుంచి ట్రస్టుకు వస్తున్నాయని, వీటికోసం నెలకు రూ.330 కోట్లు వ్యయం చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఏ ప్రాంతంలో, ఏ వ్యాధికి ఎంత వ్యయం చేస్తున్నామో విశ్లేషించాలని, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానాల ద్వారా ఆరోగ్యరంగంపై ప్రభుత్వం చేస్తున్న వ్యయంతోపాటు ప్రజల వ్యక్తిగత వ్యయం కూడా తగ్గేలా చూడాలని సీఎం ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సత్యకుమార్ పాల్గొనగా, ఆ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, కమిషనర్ వీరపాండియన్, ఎండీ గిరీశ నేరుగా పాల్గొన్నారు.



## సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తున్నా!

సూపర్‌హీరో థ్రిల్లర్ 'లోకా' (తెలుగులో 'కొత్తలోక') చిత్రంతో మంచి విజయాన్ని అందుకుంది మలయాళీ సోయగం కళ్యాణి ప్రియదర్శన్. ఈ సినిమాలో మానవరూపంలో ఉన్న యక్షిణి పాత్రలో ఆమె అభినయానికి మంచి ప్రశంసలు దక్కాయి. ఈ నేపథ్యంలో కళ్యాణి ప్రియదర్శన్ నటిస్తున్న తాజా తమిళ చిత్రం ఇటీవలే చెన్నైలో ప్రారంభమైంది. లేడీ ఓరియెంటెడ్ కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. దేవదర్శిని, వినోద్ కిషన్ కీలక పాత్రల్ని పోషిస్తున్న ఈ చిత్రానికి ధీరవియం ఎస్.ఎస్.దర్శకత్వం వహిస్తారు. కళ్యాణి ప్రియదర్శన్ నటిస్తున్న తొలి తమిళ లేడీఓరియెంటెడ్ చిత్రమిదని, ఇందులో ఆమె కల్కి అనే మధ్యతరగతి అమ్మాయిగా కనిపిస్తుందని, అమె పాత్రతో ప్రతీ ఒక్కరు కనెక్ట్ అవుతారని మేకర్స్ తెలిపారు. కళ్యాణి ప్రియదర్శన్ సోలో లీడ్‌రోల్‌లో నటిస్తున్న తొలి తమిళ చిత్రమిదే కావడం విశేషం. 'కొత్తలోక' సక్సెస్‌తో పలువురు దర్శకులు లేడీ ఓరియెంటెడ్ కాన్సెప్ట్‌లతో ఈ భామను సంప్రదిస్తున్నారట. అయితే ఎలాంటి పాత్ర చేసినా కొత్తదనానికే తన ప్రాధాన్యత అని, 'కొత్త లోక' సక్సెస్‌తో కథాంశాల ఎంపికలో మరింత జాగ్రత్తగా ఉంటున్నానని కళ్యాణి ప్రియదర్శన్ పేర్కొంది.

# ఎన్టీఆర్-త్రివిక్రమ్ కొత్త సినిమా గురించి క్రేజీ రూమర్

### స్టార్ హీరో ఎంట్రీతో ఫ్యాన్స్ ఆందోళన!



యంగ్ టైగర్ ఎన్టీఆర్ స్టాండర్డ్, ఆయన ఫాలోయింగ్ గురించి ప్రత్యేకమైన పరిచయం అవసరం లేదు. ఆయన సినిమాలంటేనే బాక్సాఫీస్ దగ్గర ప్రత్యేక వైబ్రేషన్స్ మొదలైపోతాయి. రీసెంట్‌గా విడుదలైన 'దేవర' తో కెరియర్‌లోనే భారీ హిట్ అందుకున్న ఎన్టీఆర్, పాన్ ఇండియా లెవల్లో ఏకంగా ?500 కోట్లకి పైగా వసూళ్ళు రాబట్టి తన మాస్ స్టామినాను మరోసారి నిరూపించాడు. ప్రస్తుతం ఎన్టీఆర్.. కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ భారీ ఇంటర్నేషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్ తర్వాత ఎన్టీఆర్%-%త్రివిక్రమ్ కాంబోలో ఓ పాన్ ఇండియా సినిమా రానున్నట్లు చాలా కాలంగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇండియన్ మైథాలజీలోని ఓ పవర్‌ఫుల్ క్యారెక్టర్ ఆధారంగా ఈ సినిమా తెరకెక్కనుందని నిర్మాత నాగ వంశీ ముందుగానే చెప్పటం హైప్‌ను మరింత పెంచింది.ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుందా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు ఈ మూవీపై మరింత మైప్ క్రియేట్ చేసే వార్త ఒకటి బయటకు వచ్చింది. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న టాక్ ప్రకారం.. త్రివిక్రమ్ ఈ సినిమాలో మరో స్టార్ హీరోకు కూడా కీలక పాత్ర ఇవ్వాలని యోచిస్తున్నాడు. ఆ క్యారెక్టర్ స్క్రీన్ టైమ్ తక్కువైనా, కథలో చాలా ప్రాముఖ్యత ఉండబోతుందట. ఆ పాత్ర కోసం కన్నడ స్టార్ రిషబ్ శెట్టిను అప్రోచ్ అవుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. 'కాంతార' సక్సెస్‌తో రిషబ్ శెట్టి పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన సంగతి తెలిసిందే.అలాగే ఎన్టీఆర్%-%రిషబ్‌ల మధ్య మంచి బాండింగ్ కూడా ఉండటం ఈ వార్తలకు బలం చేకూరుస్తోంది. ఈ రూమర్స్ వైరల్ కావడంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఎన్టీఆర్ సినిమా అంటే ఆయన్నే చూడటానికి వస్తాం%ొ%అలాంటి సినిమాలో మరో స్టార్ హీరో ఎందుకు?" అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఎన్టీఆర్ సినిమా అంటే ప్యూర్ సింగిల్ హీరో ఎంటర్‌టైనర్‌గా ఉండాలని, మరో స్టార్ హీరో ఉంటే ఫోకస్ డైల్యూట్ అవుతుంది అని కామెంట్స్ చేస్తున్నారు. అయితే ఎన్టీఆర్%-%త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందనున్న సినిమాకి సంబంధించి ఎలాంటి అప్‌డేట్ ఇచ్చినా అది నెట్టింట తెగ వైరల్ అవుతుంది.

# ఐబొమ్మ రవిపై 5 కేసులు నమోదు..

### కస్టడీలో విచారిస్తున్న సైబర్ క్రైమ్ పోలీసులు



టాలీవుడ్ సినిమా పైరసీ వ్యవహారంలో ప్రధాన నిందితుడైన ఐబొమ్మ రవిపై హైదరాబాద్ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. అతనిపై మొత్తం ఐదు వేర్వేరు కేసులు నమోదు అయినట్లు సమాచారం. కేసుల వివరాలు చూసుకుంటే.. పైరసీ సెల్ ఇచ్చిన ఫిర్యాదుతో ఒక కేసు నమోదు కాగా, బెట్టింగ్ యాప్ ప్రమోషనల్ వ్యవహారంలో మరో కేసు నమోదైంది. దీనితో పాటు పలువురు సినీ దర్శకులు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా కూడా కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం ఈ ఐదు కేసుల విషయంలో పోలీసులు ఐబొమ్మ రవిని అరెస్టు చేసి విచారిస్తున్నారు. మరోవైపు, ఐబొమ్మ రవిని సైబర్ క్రైమ్ పోలీసులు ఐదు రోజుల కస్టడీలోకి తీసుకున్నారు. ఇందులో భాగంగా రెండో రోజు కస్టడీలో విచారణను వేగవంతం చేశారు. ఈ విచారణలో పైరసీ వ్యవహారంలో రవికి ఎవరెవరు సహకరించారు? అతని వెనుక ఇంకెవరి పాత్ర ఉంది? అతను ఒక్కడే ఈ పెద్ద పైరసీ నెట్‌వర్క్‌ను నడిపాడా, లేక గ్రూపుగా పనిచేశారా? ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వహణకు, వీడియోల అప్‌లోడ్ చేయడానికి సాంకేతికపరంగా ఎవరు సహాయం అందించారు? అనే కోణాల్లో సైబర్ క్రైమ్ పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ విచారణ ద్వారా పైరసీ నెట్‌వర్క్‌లోని మరికొన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

### బెట్టింగ్ యాప్ కేసు..
### విచారణకు హాజరైన
## నిధి అగర్వాల్, శ్రీముఖి

హైదరాబాద్ : రాష్ట్రంలో బెట్టింగ్ యాప్స్ ప్రచారంపై నమోదైన కేసు దర్యాప్తును సీఐడీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరింత వేగవంతం చేసింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు సెలబ్రిటీలను సిట్ ఇప్పటికే విచారించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ విచారణలో విజయ్ దేవరకొండతో పాటు ప్రకాశ్ రాజ్, రానా తదితరులు హాజరయ్యారు. అయితే ఈ దర్యాప్తులో భాగంగా నటి నిధి అగర్వాల్ యాంకర్ శ్రీముఖి , నటి అమృతా చౌదరి నేడు విచారణకు హాజరయ్యారు. శ్రీముఖి విచారణ ఇప్పటికే పూర్తికాగా.. నిధి అగర్వాల్, అమృత చౌదరిలను అధికారులు ప్రస్తుతం ప్రశ్నిస్తున్నారు. కొన్ని నెలల కిందట బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన సెలబ్రిటీలపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో బెట్టింగ్ యాప్‌ల అక్రమ కార్యకలాపాలపై లోతుగా దర్యాప్తు చేసేందుకు ప్రభుత్వం సీఐడీ సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ విచారణ ద్వారా యాప్‌ల నిర్వాహకులు, ప్రమోటర్ల పాత్రపై మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146



# వ్యాగన్ (POH) ఘన్‌పూర్‌కు తరలేనా ?

**సఫలం దిశగా వరంగల్ నేతల లాబీయింగ్ ....**

**చాపకింద నీరుల వరంగల్ , ఘనపూర్ నేతల మంతనాలు**

**ఘనపూర్ ఉపఎన్నిక దృష్టిలో ఉంచుకొని**

**అధికార కాంగ్రెస్ వ్యాగన్ POH మళ్లింపుకు సంకేతాలు**

**మీనమేషాలతో మహబూబాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు ....**

**గిరిజన జిల్లా లో గిరిజన నేతలకు పట్టింపు లేదా ?**





తొవ్వ డెస్క్ .నవంబర్ 09:

మానుకోట జిల్లాలో పారిశ్రమిక హబ్ గా మారబోతుందనే సంకేతాలు ఆరంభంలోనే అడియాశలుగా మారాయి ,విభజన హామీలో బాగంగా బయ్యారం స్టీల్ ప్లాంట్ ఆశలను కేంద్రం నిలువదిలితే ఈ ప్రాంత యువత పోరాటాలు ఎట్టకేలకు జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లే కీలక ప్రాజెక్ట్ అయిన మెగా మెయింటెనెన్స్ రైల్వే %ఖూం% డిపో 908 కొట్ల తో సుమారు 400 మంది ప్రత్యేక్ష 3000 మంది పరోక్ష ఉపాధిని పెంచే ప్రాజెక్టు మంజూరయంది ప్రజాప్రతినిధులు పాలాభిషేకాలు , నేతల భీరత్వాల సన్మానాలు పూర్తికాకముందే వచ్చిన ప్రాజెక్టు కాస్త తిరోగమనం దిశగా అడుగుపెడుతున్నాయ్ మన నేతల మీనమేషాల కారణంగా గిరిజన జిల్లాకు వచ్చిన ప్రాజెక్టు కాస్తా ఉమ్మడి వరంగల్ ముఖ్యంగా ఘనపూర్ నేతల లాబీయింగ్ తో తరలిపోనున్నట్టు సమచారం . ఈ ప్రాంత కొన్నేడ్ల యువత కల నెరవేరే మొదటగా మహబూబాబాద్ ప్రాంతానికే మంజూరు అయినా %ఖూం%( వ్యాగన్) తమ ప్రాంతానికి ఎగురరేసుక పోయందుకు వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు రైల్వే అధికారులతో వేగంగా మంతనాల చేస్తున్నారు రాజకీయ కోణం దృశ్య వచ్చే ఘనపూర్ ఉప ఎన్నికల కోణంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బాస్ లు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తుంది ఈ ప్రాజెక్ట్ వల్ల గిరిజన జిల్లాలో ఉద్యోగాలు, రైలు సేవలు, వాణిజ్య అవకాశాలు అమాంతంగా పెరిగే అవకాశం ఉంది. ఎటువంటి పరిస్థితుల్లో ఆ డిపోను స్టేషన్ ఘన్‌పూర్‌కు గుట్టుచప్పుడు కాకుండా తరలించే కుట్ర జరుగుతున్న విషయం బయటకు రావడంతో మహబూబాబాద్ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.



## ప్రజా ప్రతినిధులుమీనమేషాలు

ప్రజల ఓట్లతో గెలిచిన మానుకోట ప్రాంత ప్రజాప్రతినిధులు దీని మీద మీనమేషాలు లెక్కిస్తున్నారు ఓ పక్క ఘనపూర్ నేతలు రైల్వే అధికారులతో మంతనాలు చేస్తూ స్థల సేకరణలో బిజీ గా వున్నా మానుకోట నేతలకు మాత్రం సంబంధం లేనట్టుగానే వుంటున్నారని ప్రజల్లో చర్చలు మొదలయాయ్యి , . మెగా మెయింటెనెన్స్ రైల్వే డిపో ప్రాజెక్ట్ తరలింపుపై ఒక్క మాట రైల్వే అధికారులతో ఇప్పటి వరకు మాట్లాడలేదు. బాధ్యతగల నాయకులు ఎందుకు ఈ విషయంలో నిశ్చేష్టులుగా ఉంటున్నారు దీనిపై ఈ ప్రాంత ఎంపీ బలరాం నాయక్ మాత్రం %ఖూం% విషయంలో రైల్వే అధికారులను నిలదీస్తానని తనతో పాటుగా వచ్చే నేతలు ఎవరు లేరని అసహనం వ్యక్తం చేస్తున్నారు . నాయకుల మధ్య అంతరాలు గ్రహించిన వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజులు ప్రాజెక్టు తరలింపు కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు.

## మహబూబాబాద్ జిల్లాకు వచ్చే నష్టం ఏమిటి?

మెగా డిపో వస్తే తోడుగా వచ్చే 300 -500 ప్రత్యక్ష ఉద్యోగాలు వస్తాయి. రైలు ట్రాఫిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి ఆగిపోతుంది. వ్యాపార, లాజిస్టిక్స్ అవకాశాలు పెరుగుతాయి. వరంగల్ ప్రజా ప్రతినిధులు అందుకే తరలింపు కుట్రలకు తెరలేపారు. కేంద్ర, రాష్ట్ర నిధులు మహబూబాబాద్ జిల్లాకు కాకుండా వేరే ప్రాంతానికి మళ్లిపోతె ఇక్కడ నిరుద్యోగం పెరిగే అవకాశం ఉంది. ఇంత పెద్ద నష్టాన్ని మన ప్రజాప్రతినిధులు అర్థం చేసుకోలేకపోతున్నారా? లేక ఏదైనా రాజకీయ ఒత్తిడి ఒప్పందంలో పడిపోయారా...? అనే అనుమానం కలుగుతుంది. ప్రజల పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఈ ప్రాజెక్ట్ కోసం ఏళ్ల తరబడి ఆశగా ఎదురు చూస్తున్న మానుకోట%-%మహబూబాబాద్ జిల్లా ప్రజలకు సరైన సమాచారం కూడా ఇవ్వకుండా ప్రాజెక్టు ను ఎలా తరలిస్తారని అంటున్నారు . ఎన్నికల సమయంలో అభివృద్ధి,అవకాశాలు తెస్తామనే నాయకులు చెప్పిన మాటలు ఇప్పుడు తరలిపోతున్న ప్రాజెక్ట్‌ను నిలబెట్టడం మాత్రం చేయట్లేదు. దీనిపై జిల్లా ప్రజలు నేతలపై గుర్రుగా వున్నారు



## రైల్వే వ్యాగన్ పరిశ్రమం(poh) తరలిస్తే ఉద్యమమే ...



ఈ ప్రాంత ప్రజలు యువత , నిరుద్యోగ ఆశలు రేకెత్తించిన రైల్వే వ్యాగన్ (%జూశీష్ట్ర%) ను ఘనపూర్ లేదా మరెక్కడికైనా తరలిస్తే ఉద్యమం తప్పదని , తెలంగాణ ఉద్యమం సత్తా ఏంటో మానుకోట యువత ఢిల్లీ కి చూపించిన ఘటన మారవా వద్దని ఈ ప్రాంత రాళ్లకు పనిచెప్పవద్దని యువత హెచ్చరించారు ,

మానుకోట గిరిజన జిల్లాను పెద్ద మనసుతో అలోచించి వచ్చిన పరిశ్రమను ఇక్కడే ఉంచేందుకు కృషిచేయాలని ప్రముఖ పాన్ షాప్ నిర్వహకులు మానుకోట అభివృద్ధి కాముకులు దివగంత మజీద్ కుమారులు వహీద్, ఫరీద్ కుటుంబ సభ్యులు హెచ్చరించారు %జూశీష్ట్ర% తరలింపు పై వెంటనే ప్రజా సంఘాలు ప్రజాప్రతినిధులు స్పందించాలని మానుకోట అభివృద్ధిలో వ్యాగన్ పరిశ్రమ ఏవిధంగా ఉపయోగపడుతుందో సవివరంగా కరపత్రం విడుదల చేశారు

# ముదిరాజ్ లకు ప్రభుత్వం ఇచ్చిన "అభయహస్తం" హామీలను అమలు చేయాలి

## ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు కుక్కల ఐలయ్య ముదిరాజ్

## ముదిరాజ్ లను బీసీ' ఏ' లో చేర్చాలి మేప రాష్ట్ర కార్యదర్శి తోట. రమేష్

**తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 21**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులకు అభయ హస్తం లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు కుక్కల ఐలయ్య ముదిరాజ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల శాఖ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముదిరాజ్ మహాసభ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మేప రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్, ఆయా గ్రామాల సొసైటీ అధ్యక్షుల తో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ కులాలలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులను బిసిఏ లో చేర్చాలన్నారు. అదేవిధంగా 98, 74, 4,6 జీవోల ప్రకారం చెరువు కుంటలు, మత్స్య సంపదపై ముదిరాజ్ లతోపాటు ఉపకులాలకు పూర్తి హక్కులు కల్పించే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలన్నారు. అంతేకాకుండా మత్స్యశాఖకు మూడు వేల కోట్లు కేటాయించి వివిధ పథకాల ద్వారా మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక చేయూతన అందించాలన్నారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి ముదిరాజ్ వృద్ధులకు పెన్షన్, నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వచ్చే ఎన్నికల్లో ముదిరాజులకు అత్యధిక టికెట్లు కేటాయించి రాజకీయ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘాలఅధ్యక్షులు కోల. సోమయ్య, జలక వీరయ్య, బత్తిని వెంకన్న, ఆవుల వెంకన్న, మండల నాయకులు దుస్సా యాకయ్య, తోట సురేష్, నారబోయిన మల్లయ్య, తోట యాకయ్య, తోట నరసయ్య, తోట శ్రీను, యాదగిరి, కళాధర్, వివిధ గ్రామాల నేతలు తదితరులున్నారు.

# ఘనంగా కామ్రేడ్ గుర్రం యాదగిరి రెడ్డి వర్ధంతి



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి:నవంబర్ 21:**

సిపిఐ మాజీ శాసనసభ్యులు తెలంగాణ సాయుధ పోరాట సమరయోధుడు కామ్రేడ్ గుర్రం యాదగిరి రెడ్డి నాలుగవ వర్ధంతి సందర్భంగా రామన్నపేట మండల కేంద్రంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కామ్రేడ్ గుర్రం యాదగిరి రెడ్డి త్యాగాలను కొనియాడారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ్మా మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది సొంత ఇల్లు కూడా లేకుండా ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. నేటి యువతకు యాదగిరి రెడ్డి గారి జీవిత చరిత్ర ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులు పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, మండల సహాయ కార్యదర్శి కళ్లెం రామచందర్, సీనియర్ కామ్రేడ్ ఊట్కూరి భగవంతు, ఏనుతల రమేష్, ఊట్కూరి కృష్ణ, సిహెచ్ మల్లేశం, మీసం గాలయ్య, కళ్లెం యాదగిరి ,కొండ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మునిగల వీడు చెరువులను పరిశీలించిన ఐ బి అధికారులు



తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 21

మండలంలోని మునిగల వీడు గ్రామంలో ఇటీవలే కురిసిన మెంతా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న చెరువులు, కట్టు కాల్వను జిల్లా ఈ ఈ పి సురేష్, శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపి నేతలు నల్లని పాపారావు, ఎండి ముస్తఫా, కృష్ణ తదితరులు అధికారులకు చెరువుల దుస్థితిని వివరించారు. గ్రామానికి వరద నీరు వచ్చే కట్టు కాలువ లైనింగ్ దెబ్బ తినడంతో నీరు వృధాగా పోతుందని దీంతో దానిపై ఆధారపడ్డ రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. దీంతో ఈఈ సురేష్, డి ఈ, ఏఈలను తక్షణమే చెరువులకు అవసరమయ్యే మరమ్మతుల వివరాలతో ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. త్వరలోనే మరమ్మతులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి ఈ రాందాస్, ఏఈ సుష్మ, రైతులు తదితరులున్నారు.

# ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు దరఖాస్తుల ఆహ్వానం.

## -మండల విద్యాధికారి దేవేంద్ర చారి.



**బయ్యారం,తోవ్వ,నవంబర్ 21.**

మండలంలో అర్హులైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 2025-26సంవత్సరానికి సంబంధించి ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ ల కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి దేవేంద్ర చారి తెలిపారు.ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు స్కాలర్షిప్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేయించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శుక్రవారం సూచించారు.షెడ్యూల్డ్ కులానికి చెందిన 5-10వ తరగతి చదువుచున్న విద్యార్థులు కుటుంబ వార్షిక ఆదాయం 5-8వ తరగతి వారికి రూ. 2,00,000, 9-10 వ తరగతి వారికి రూ.2,50,000 లక్షలు ఉండాలన్నారు.ధృవీకరణ పత్రాలు-ఆధార్ కార్డు కులం,ఆదాయ ధృవపత్రం విద్యా ధృవపత్రం పాస్ పోర్ట్ సైజ్ ఫోటో బ్యాంక్ అకౌంట్ దరఖాస్తు చేసుకునే వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# సీనియర్ జర్నలిస్టు చంద్రమౌళి మాతృమూర్తి మృతి చాలా బాధాకరం

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి



తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 21

మండలంలో జర్నలిస్టుగా సేవలందిస్తున్న బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామానికి చెందిన పెరుమాండ్ల చంద్రమౌళి గౌడ్ మాతృమూర్తి పెరుమాండ్ల లక్ష్మమ్మ మృతి చాలా బాధాకరమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన స్వగ్రామమైన బ్రాహ్మణ కొత్తపల్లి లో స్వగృహానికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వలబోజు వెంకటేశ్వర్లు తో కలిసి మృతదేహంపై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ మాజీ సర్పంచ్ కీర్తిశేషులు పెరుమాండ్ల సత్తయ్య గౌడ్ సతీమణిగా ప్రజలకు తనదైన శైలిలో సేవలందించారని వారు కొనియాడారు. మాతృమూర్తి కోల్పోవడం దురదృష్టకరమని ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల మురళి, పెరుమాండ్ల శ్రీధర్ గౌడ్, తోపాటు కార్యకర్తలు తదితరులున్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఎంపిక.

**బయ్యారం,తోవ్వ,నవంబర్ 21.**

ఏటూరునాగారం మండల కేంద్రంలోని కొమురం భీమ్ మినీ స్టేడియంలో రెండు రోజుల పాటు ఐటీడీఏ పరిధిలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు,వసతి గృహాల విద్యార్థులకు నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడాపోటీలు గురు వారం ముగిసినట్లు ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాల ఫీజికల్ డైరెక్టర్ బానోత్ వాలు తెలిపారు.ఈ సందర్భంగా వాలు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాల నుండి క్రీడలలో 19,20,రెండు రోజులు జరిగిన ఐటిడిఎ క్రిడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన వాలు తెలిపారు.ఎంపికైన విద్యార్థులు అండర్ 17 వాలీబాల్ నందు పార్డు కార్తిక్ 10 వతరగతి, అండర్ 17 విభాగంలో ఎంపిక చేశారు.క్యారమ్స్ నందు టి.జస్వంత్ 10వ తరగతి,ఎం.చరణ్,9వ తరగతి అండర్ 17 విభాగంలో చెస్ నందు జి. చరణ్ 10 వ తరగతి ఎంపికయ్యారన్నారు.జోనల్ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ బి.శోభన్ బాబు,పీడీ బి.వాలు నాయక్, ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది అభినందించారు

# రాష్ట్రస్థాయి అండర్ 17 ఖోఖో పోటీలకు ఎంపికైన ఉప్పరపల్లి విద్యార్థి స్పందన.

**చెన్నారావుపేట, నవంబర్ 21, తొవ్వ న్యూస్:**

ఉమ్మడి వరంగల్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్ 17 విభాగం ఖోఖో పోటీలలో వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థి పప్పు స్పందన అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కి ఎంపికైంది. ఈనెల 18వ తేదీన ప్రాక్టీసింగ్ హై స్కూల్ హనుమకొండ నందు సెలక్షన్స్ జరిగాయి. రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు యాదాద్రి జిల్లా జడ్పిహెచ్ఎస్ పంతంగి నందు 23 నుంచి 26 వరకు జరుగుతాయని వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు.ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన పప్పు స్పందన మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న లను ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ, ఉపాధ్యాయులు సునీత, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఏ ఉదయ్ కుమార్, ఎల్ మొగిలి, హంస రామకృష్ణ, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం జయ మాట్లాడుతూ ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో వివిధ క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు

# ఘనంగా మత్స్యకారుల, ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం

**కేసముద్రం,నవంబర్ 21,తొవ్వ:**

శుక్రవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉప్పరపల్లి గ్రామంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ముదిరాజ్ సంఘం జెండా ఆవిష్కరణ కార్యక్రమం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉప్పరపల్లి పర్సన్ ఇంచార్జ్ జెనిగల అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్ హాజరై జెండా ఆవిష్కరించారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎఫ్ సి ఎస్ ఉప్పరపల్లి పర్సన్ ఇంచార్జ్ జెనిగల అనిల్ కుమార్ మాట్లాడుతూ... ముదిరాజ్ లను రాష్ట్ర ప్రభుత్వం బి.సి డి నుండి బి.సి-ఎ లోకి మార్చాలని,గౌడ కులస్తులకు,నేతన్నలకు 50 సంవత్సరాలకు ఇస్తున్న వృద్ధాప్య పెన్షన్లను ముదిరాజులకు కూడా 50 సంవత్సరాలకే ఇవ్వాలని, అలాగే ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ కు 1000 కోట్లు నిధులు కేటాయించి ముదిరాజుల అభ్యున్నతికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్,మాజీ సర్పంచ్ ఎలబోయిన సారయ్య , బోనగిరి ఉప్పలయ్య, అంకిరెడ్డి యాకయ్య, అరిగే విజేందర్,శాగంటి శ్రీనివాస్,జెనిగల చంద్రయ్య, శాగంటి రాములు, బోనగిరి వీరయ్య,నూకల వెంకన్న ఉప్పరపల్లి ముదిరాజ్ సంఘం సభ్యులందరూ పాల్గొన్నారు.





# సమాచార హక్కు చట్టం దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి



రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి.

**తొవ్వ ప్రతినిధి హనుమకొండ,నవంబర్**
ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశం అని రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సమాచార హక్కు చట్టం, అప్పీళ్ల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల పౌర సమాచార అధికారులతో సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర సమాచార కమిషనర్ నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల పౌర సమాచార అధికారులు తమ తమ శాఖల పరిధిలో సమాచార హక్కు చట్టం కింద దాఖలైన వాటి సంఖ్య, పరిష్కరించిన దరఖాస్తులు, ఇంకా పరిష్కరించాల్సిన వాటి గురించి రాష్ట్ర సమాచార కమిషనర్ కు వివరించారు. సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలను ప్రభుత్వ కార్యాలయాల పౌర సమాచార అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ సమాచార కమిషన్ ప్రజలలో ఒక భాగమని పేర్కొన్నారు. ప్రజలు తమకు సమాచారం కావాలని ప్రభుత్వ కార్యాలయాల్లో పౌర సమాచార అధికారులు దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. చట్టం ప్రకారం సమాచారం కోరిన దరఖాస్తుదారుకు నిర్ణీత గడువులోగా సమాచారాన్ని అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డి ఆర్ ఓ గణేష్, ఆర్డీఓ రమేష్ రాథోడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# అధికారుల నిర్లక్ష్యం విద్యార్థుల అవస్థలు

## పురుగుల అన్నం పస్తులు గడుపుతున్న విద్యార్థినిలు.

## విద్యార్థుల సమస్యలను పట్టించుకోని విద్యాశాఖ అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జీసిడిఓ, ఎస్ఓ లను విధుల నుంచి తొలగించాలి.

డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్.



**కేసముద్రం,నవంబర్ 21,తొవ్వ:**
గత కొన్ని రోజులుగా కేసముద్రం మండలం కల్వల గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ ఆదర్శ పాఠశాల హాస్టల్ విద్యార్థులకు పురుగుల అన్నం,కుళ్ళిపోయినా కూరగాయలతో వంట చేయడాన్ని నిరసిస్తూ ఆందోళన చేపడుతున్న విద్యార్థులకు అండగా ఈ రోజు డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కల్వల ఆదర్శ పాఠశాల ని సందర్శించి విద్యార్థులతో ధర్నా చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఆ సంఘ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ... గత కొన్ని నెలలుగా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించక పోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ, అలాగే దాదాపు యాభై మంది విద్యార్థులు ఉన్న హాస్టల్ కీ సరైన రక్షణ కరువైందనీ వారన్నారు. హాస్టల్ లో సరైన వసతులు లేక, విద్యార్థులకు సరైన రక్షణ లేకపోవడం వలన హాస్టల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందనీ, విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని వారు వాపోయారు.గతంలో ఈ హాస్టల్ నీ జిల్లా కలెక్టర్ అలాగే స్థానిక ఏంఎల్ఏ సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, రక్షణ కల్పించాలని అధికారులను అదేశించిన వారు నిమ్మకు నిరేత్తనట్లు వ్యవహరిస్తున్నారని, వెంటనే జిల్లా ఉన్నతాధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డిసీడీఓ (గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్), అలాగే ఎస్ఓ ని విధుల నుండి తొలగించాలని వారు డిమాండ్ చేసారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పూర్తిగా ప్రక్షాళన చేయాలని లేనియెడల విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఏ జిల్లా నాయకులు భువన్,రాజులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు వెంటనే చెల్లించాలి.

## -నవంబర్ 24న ధర్నాను జయప్రదం చెయ్యండి.

## -మండల సిఐటియు కన్వీనర్ వల్లాల వెంకన్న.

లయ్యారం,తోవ్వ,నవంబర్ 21.
బయ్యారం మండల సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎంఆర్సి ఆఫీస్ నందు ఎంఈఓ దేవేంద్ర చారి కి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికి మెమోరాండం ఇచ్చారు.అనంతరం సంగిశెట్టి ఆదిశేషులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల కన్వీనర్ వల్లాల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ గత ఆరు నెలలుగా మధ్యాహ్న భోజన కార్మికులు బిల్లులు చెల్లించడం లేదని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమం కోసం కృషి చేస్తామని చెప్పి కార్మికుల యొక్క శ్రమ దోపిడీ చేస్తున్నారు.నూతన చట్టాలను పేరుతోటి నాలుగు లేబర్ కోడ్లను ఏర్పాటు చేసి కార్మిక హక్కులను కాలరాస్తుందని వారుఎద్దేవ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన కార్మికులకు మూడువేల వేతనం ఇస్తామని ప్రకటించి నేటి వరకు అమలు చేయలేదని వారు విమర్శించారు.ఇచ్చిన మెనూ ప్రకారం పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించాలని, పెరిగిన గుడ్ల ధరలకనుగుణంగా బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.నవంబర్ 28,29 మరిపేడలో జరుగు సిఐటియు 4వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని నవంబర్ 24న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికి జరుగు ధర్నాను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చంద్రమౌళి,యశోద,ఉపేంద్ర,లక్ష్మి,విజయ తదితరులు పాల్గొన్నారు.

# బి అర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ నోట్ బుక్ లు పంపిణీ

## యువత విద్యారంగంలో ఎంతో ఎదగాలి

బి అర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి




**తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నం, నవంబర్ 21:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరుట్ల గ్రామ మోడల్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ నోట్ బుక్స్ లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బి అర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడి ద రాంరెడ్డి మాట్లాడుతూ యువత విద్యారంగంలో ఎంతో ఎదగాలని ఆఎదుగుదలనుఆపుతున్నటువంటి డ్రగ్స్ భూతాన్ని తరిమేయాలని దృఢ సంకల్పంతో బిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా అవేర్నెస్ తీసుకొస్తూ అలాగే పదవ తరగతి పరీక్ష లో 570 మా ర్కులు సాధించిన ప్రతి ఒక్క విద్యా ర్థికి 25 వేల రూపాయలు ఇస్తానని అన్నారు విద్యార్థుల భవిష్యత్తుకో సం నా వంతు సహకారం ఎల్లప్పు డూ ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పున్నం రాము నరసిం హారెడ్డి మంగ ఐలయ్య బూడిద రామ్ రెడ్డి మడుపు గోపాల్ ఎండి సద్దాం హుస్సేన్ బర్మల వెంకటేష్ కొత్తపెల్లి సాయి గౌడ్ బూర పవన్ సుంకరి భాను తదితరులు పాల్గొన డం జరిగింది.

# కార్తీక మాసం చివరి రోజు

## పోలి పాడ్యమి..ప్రత్యేక పూజలు..



**బయ్యారం,తోవ్వ,నవంబర్ 21.**
కార్తిక మాసం శివుడికి అత్యంత ప్రీతి పాత్రమైనది.శుక్రవారం తెల్లవారుజామునే మహిళలు స్నానమాచరించి నదులు, చెరువులలో దీపాలు వదులుతారు. దీప దానం కూడా చేస్తారు.ఈ క్రమంలో బయ్యారం కోదండరామ దేవాలయంలో పోలి పాడ్యమి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన చార్యులు ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.శుక్రవారం తెల్లవారుజామునుంచే భక్తులు వచ్చి అరటి దవ్వలో దీపాలు వెలిగించారు. కార్తీక మాసం ముగింపు సందర్భంగా పోలి పాడ్యమి నేపథ్యంలో దేవాలయం దీపాల వెలుగుల కాంతులతో కళకళలాడింది.కార్తిక మాసం నెలరోజులు పుణ్య స్నానాలు చేసిన భక్తులు.. కార్తీక మాసం ముగింపు నేపథ్యంలో శుక్రవారం తెల్లవారుజామున భక్తులు పోలిని స్వర్గానికి పంపారు.అయితే పోలి పాడ్యమి రోజు 365 వత్తులతో దీపం వెలిగించాలని ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు తెలిపారు.ఆలయ చైర్మన్ డాక్టర్ కృష్ణా రెడ్డి,సెక్రటరీ కొల్లా వెంకటేశ్వరావు,ఆలయ ఇంచార్జ్ పెద్దినేని వెంకటేశ్వరావు,వైఎస్ రెడ్డి,దూదిపాళ్ళ రాజేష్ కృష్ణా,పూసులూరి మాధవరావు,సత్తి బాబు మహిళా భక్తులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లు 42 శాతం కల్పించకుండా ఎన్నికలు నిర్వహిస్తే సమరమే .

## బీసీ జేఏసీ చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ .



నర్సంపేట, నవంబర్ 21, తొవ్వ న్యూస్:

నర్సంపేట పట్టణంలో బీసీ జెఏసి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకుండా సర్పంచ్ ఎన్నికలకు పోతే సమరమే అని బిసి జెఏసి వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహిస్తామని మరి ఇప్పుడు మాట మార్చి ఎన్నికలు నిర్వహించాలని ప్రకటించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర బీసీ జెఏసి పిలుపుమేరకు అష్టంగా ఆందోళన కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమం ఉదృతం అవుతున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశాన్ని నిర్వహించి బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా కాకుండా పార్టీ పరంగా 42 శాతం కేటాయించి సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించిండం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. పార్టీ గుర్తులు కూడా లేని సర్పంచ్ ఎన్నికలలో పార్టీ పరంగా 42 శాతం కేటాయిస్తమని ప్రభుత్వం ప్రకటించడాన్నీ బీసీ జేఏసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం బీసీలను మోసం చేస్తున్నట్లుగా భావిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై పోరాడాల్సిన కాంగ్రెస్ పోరాడకుండా వెనుకడుగు వేసిందని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదం తెలపకుండా బీసీలకు అన్యాయం చేసిందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బీసీ ల రిజర్వేషన్ల అమలు కోసం సిఎం నేతృత్వంలో అఖిల పక్షంతో ఢిల్లీకి వెళ్లాలని డిసెంబర్ ఒకటి నుండి జరిగే పార్లమెంటు సమావేశాలను వేదికగా చేసుకొని కాంగ్రెస్ పార్టీ కేంద్రం పై పోరాడాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి ఆమోదించాలన్నారు. బీసీలకు అన్యాయం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు(కాంగ్రెస్, బిజెపి) ల మొండి వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర బిసి జెఏసి సూచన మేరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గ, మండల కేంద్రాలలో శాంతియుతంగా ధర్నాలు, రాస్తారోకో లతో పాటు తదితర నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చేలా ఉద్యమించాలని సమస్త బిసి సమాజానికి వరంగల్ జిల్లా బీసీ జేఏసీ ఉద్యమ సమరానికి పిలుపునిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా కార్యదర్శి నీల సుధాకర్ ముదిరాజ్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మీ, బీసీ నాయకులు శీరంశెట్టి రాజేందర్ పెరక, మద్దెల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెంతెకోస్తు సహవాసం యేసుక్రీస్తు ప్రార్థన మందిరం వారి 5వ వార్షికోత్సవ వేడుకలు.



**తొవ్వ ,ప్రతినిధి , నవంబర్ 21:**

డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలోని పెంతెకోస్తు సహవాసం యేసుక్రీస్తు ప్రార్థన మందిరం వారి 5వ వార్షికోత్సవ వేడుకలు దైవజనులు పాస్టర్ రాజబాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముఖ్య ప్రసంగీకులు రెవ, డా" పాల్ రాజ్ హాజరై మాట్లాడుతూ ..... ప్రతీ ఒక్కరూ దేవుని సన్నిధిలో భయ భక్తులు కలిగి జీవించాలని, దేవుని మందిరమునకు వెళ్లినప్పుడు ప్రవర్తన జాగ్రత్తగా చూసుకోవాలని, వాక్యములో,ఆత్మలో, నాయకత్వంలో కట్టబడిన వారుగా ఉండాలి అని, వాక్యానుసారంగా జీవించి పరలోకం చేరాలి అని ప్రతి ఒక్కరు దేవునికి లోబడి ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ అబ్రహాము,ప్రభుదాస్, జాన్ వెస్లీ, ఆయా ప్రాంతాల నుండి సంఘవిశ్వాసులు పెద్దలు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# <u>ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత ఆర్డినెన్స్ కు గవర్నర్ ఆమోదం పట్ల హర్షం.</u>

## -కాంగ్రెస్ నాయకులు గుంజ వీరస్వామి.



**బయ్యారం,తోవ్వ,నవంబర్ 21.**

తెలంగాణ ప్రభుత్వము స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను అధికారికంగా రద్దు చేసింది.ఈ నిబంధనను ఎత్తివేస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్సు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలపడం పట్ల జగ్గు తండ కాంగ్రెస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి హార్షం వ్యక్తం చేశారు. దీంతో ఇద్దరు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న సర్పంచ్,వార్డ్ మెంబర్, ఎంపీటీసీ, జడ్పీటీసీ వంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరైనా పోటీ చేసే అవకాశం లభించిందనీ,ఇప్పటి వరకూ ఈ నిబంధన కారణంగా అనేక మంది గ్రామీణ నాయకులు,ఆసక్తి ఉన్న అభ్యర్థులు పోటీ చేయలేకపోయారని వీరస్వామి అన్నారు ప్రస్తుతం రాష్ట్రంలో జనాభా వృద్ధి శాతం స్థిరంగా ఉండటం,కుటుంబ నియంత్రణ పట్ల ప్రజల్లో అవగాహన పెరగడం వంటి కారణాలపై పరిశీలించిన ప్రభుత్వం ఈ నిబంధన కొనసాగింపు అవసరం లేదని భావించింది.స్థానిక సంస్థల్లో ప్రజా ప్రతినిధుల సంఖ్యను విస్తరించడంతో పాటు, ప్రజాస్వామిక ప్రక్రియలో మరింత మంది పాల్గొనేలా అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో నిబంధనను తొలగించిందనీ ఈ సందర్భంగా వీరస్వామి అన్నారు.

# మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్

**తొవ్వ తొర్రూరు,నవంబర్ 21:**

యతి రాజారావు పార్క్ ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ కు ఇచ్చారు కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించి నా వాకర్స్ యతి రాజారావు పార్కులోని జిమ్ లోనే కొన్ని పరికరాలు టాయిలెట్స్ పాడైపోయి ఉన్నాయి వాటిని తొందరగా రిపేర్ చేయించి వాకర్స్కు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు స్పందించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు రు కమిషనర్ను కలిసిన వారిలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి రవీందర్ కార్యదర్శి ఎక్కడి నాగిరెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ పెరుమండ్ల రవి గౌడ్ కావటి మంగమ్మ సలహాదారులు బోడ బాలాజీ రాయిశెట్టి వెంకన్న సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి సోమ రాములు మూఢం సోమనర్సయ్య తాళ్లపల్లి బిక్షపతి నరేడ్ల రాము తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసీ తొర్రూరు డిపో డీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన రీజియన్ బీసీ నేత వేణు



**తొవ్వ .,ప్రతినిధి ,నవంబర్ 21:**

మహబూబాబాద్ జిల్లాలోని ఆర్టీసీ తొర్రూర్ డిపో మేనేజర్ వెన్నెల పద్మావతిని ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ రీజియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గొలనకొండ వేణు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.నిరంతరం సంస్థ ఉన్నతి కోసం పాటుపడుతున్న ఆర్టీసీ బీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన డీఎంతో చర్చించారు. న్యాయపరంగా సమస్యలను పరిష్కరించవలసిందిగా ఈ సందర్భంగా వేణు ఆమెను కోరారు. విధి నిర్వహణలో భాగంగా ఉద్యోగులకు ఎదురవుతున్న కష్టాలను కూడా సానుకూలంగా పరిగణంలోకి తీసుకొని పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సమస్యల సాధన కోసం కృషి చేస్తానని, డీఎం సానుకూలంగా స్పందించారు .




# విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి.

## ముఖ్య అతిథులుగా ఎస్సై క్రాంతి కిరణ్ ఎస్ఐ నరేష్ ఎం ఈ ఓ యాదగిరి







కేసముద్రం,నవంబర్ 21,తొవ్వ:జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జెడ్.పి.యస్.యస్ కేసముద్రం( స్టే) ఆవరణంలో మండల స్థాయిలో చెకుముకి టాలెంట్ పరీక్ష ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మండల ఎస్సై క్రాంతికిరణ్, రెండవ ఎస్సై నరేష్,ఎంఈఓ యాదగిరిలు పాల్గొన్నారు.ఈ పరీక్ష లో ప్రభుత్వ పాఠశాల నుండి మొదటి బహుమతి ని జెడ్.పి ఎస్.ఎస్ కేసముద్రం (స్టే) కు చెందిన బి.శ్రీకాంత్, యం.నితీష్, యండి.ఆఫ్రా, ప్రయివేటు పాఠశాల నుండి మొదటి బహుమతి ని శ్రీ వివేకవర్ధిని పాఠశాలకు చెందిన ఆర్.రఘువీర్, జి.శ్రీవిద్య,బి.ఓమ్ సాయి,రెసిడెన్షియల్ పాఠశాలల నుండి మొదటి బహుమతిని కే.జి.బి.వి కేసముద్రం పాఠశాల నుండి బి. నిఖిత,డి.ధరణి, సిహెచ్.రమ్య పొందారు.వీరందరూ జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు.జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు చిత్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించుటకు ఇలాంటి పరీక్షలలో విద్యార్థులు పాలుపంచుకోవాలని అన్నారు.దానితో పాటు జన విజ్ఞాన వేదిక సైన్స్ ను వివరిస్తూ, మూఢనమ్మకాలపై నిరంతరం పోరాటం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు కేసముద్రం స్టే పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, మండల జనరల్ సెక్రటరీ బండారు నరేందర్, గౌరవ అధ్యక్షులు గనె యాదగిరి,జిల్లా చెకుముకి కన్వీనర్ సురేష్,చెకుముకి మండల కన్వీనర్ నర్సింహారాజు,మండల కోశాధికారి మోహనకృష్ణ, శ్రీనివాస్,మురళి,రాధిక,హుస్సేన్,మానస, యాకన్న,గోపీక్రిష్ణ, బిక్షపతి,వివిధ పాఠశాల ల గైడ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఐ సి ఎఫ్ కు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ బిషప్ పిల్లి కుమారస్వామి





**,తొవ్వ కేసముద్రం నవంబర్ 21:**
మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్,లీడర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపక చైర్మన్ బిషప్ మల్లెపాక తిమోతి ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వారి జిల్లా స్థాయి లీడర్స్ అభివృద్ధి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన,ఏ.ఐ.సి,ఎఫ్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గద్దపాటి విజయ రాజు యం.డి.పి.ఎల్.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు, విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ పిల్లి కుమారస్వామిని, ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ కి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గా నియమించబడిన బిషప్ పిల్లి కుమారస్వామి మాట్లాడుతూ...నా సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఏ.ఐ.సి.ఎఫ్ యొక్క ఉద్దేశ్యాల ప్రకారం క్రైస్తవ సమాజ శ్రేయస్సు కోసం, ముఖ్యంగా సమాజంలో బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం సమాజం లోని అన్ని వర్గాల ఐక్యత కోసం పాటుపడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ నేషనల్ చీఫ్ అడ్వైజర్ రెవరెండ్ డాక్టర్ జార్జ్ ములుగురం, కోఆర్డినేటర్ శాంతి కుమార్,రెవరెండ్ పాలూరి సంపత్ కుమార్,రెవరెండ్ ఆర్ సామ్యూల్,నర్రా శ్రావణ్, జన్ను మహేందర్, తడకమల్ల జోసెఫ్, జంగాల జాన్సన్,బట్టు కృష్ణ మోహన్,జల్లె ఇశ్రాయేలు,గోపి విన్సెంట్ 18 మండలాల పరిధిలో ఉన్న సేవకులు,యవనస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం పిఎసిఎస్ పాలకవర్గం పునరుద్ధరణ

## బాధ్యతలు చేపట్టిన పిఎసిఎస్ పాలకవర్గం

### కేసముద్రం పిఎసిఎస్ ను “సీ “గ్రేడ్ నుండి “ఏ” గ్రేడ్ కు తెచ్చిన ఘనత మాదే

### చైర్మన్ దీకొండ వెంకన్న, వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి





**కేసముద్రం,నవంబర్ 21, తొవ్వ:**కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కేసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం సెప్టెంబర్14 - 2025 ను డి సి ఓ రద్దు చేయడం జరిగింది. దీనిపై పాలకవర్గం హైకోర్టు నందు కేసు వేయగా కోర్టు డైరెక్షన్స్ ప్రకా ఈనెల 19న పాలకవర్గాన్ని పునరుద్ధరిస్తూ డిసిఒ జీవో జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్,వైస్ చైర్మన్ దీకొండ వెంకన్న, అంబటి మహేందర్ రెడ్డి లు మాట్లాడుతూ... పిఎసిఎస్ పాలకవర్గం 2020 ఫిబ్రవరి లో ఎన్నిక అయిన నాడు సొసైటీ అద్దె భవనం నందు పాలకవర్గం కూర్చుంటానికి నాలుగు కుర్చీలు లేనటువంటి పరిస్థితి నుండి మా పాలకవర్గం ఏర్పాటు అయిన తర్వాత 30 సంవత్సరాల క్రితం కేసముద్రం విలేజ్ లో స్థల దాతలు సంకేపల్లి నారాయణరెడ్డి ,తోకల వెంకట్ రెడ్డిలు సొసైటీకి విరాళంగా అందాజ 20 గుంటల భూమి ఇచ్చారు.ఆ భూమి విలువ ఇప్పుడు కోటి 50 లక్షలు ఉంటుంది.అన్యాక్రాంతం కాకుండా నాబార్డ్ నిధులను మంజూరు చేయించుకుని నూతన ఆఫీస్ బిల్లింగ్ 21 లక్షలతో,36 లక్షలతో 500 ఎంటి గోదామును నిర్మించాం,ఈ సంఘం %జ% గ్రేడు నుండి %ూ% గ్రేడ్ కు తెచ్చిన ఘనత మాది, వరి కొనుగోలు,మక్కల కొనుగోలు ద్వారా వచ్చిన కమిషన్ ను బ్యాంకు నందు రూ.50 లక్షలు ఎఫ్.డి చేయడం జరిగింది.ఇంకా ప్రభుత్వం నుండి రావాల్సిన కమిషన్ 28 లక్షలు ఉంది, రైతులకు యూరియా తదితర ఎరువులు 4 కోట్ల 75 లక్షల విలువ ఎరువులను సరఫరా చేయడం జరిగింది.4 లక్షల విత్తనాలను అమ్మడం జరిగింది, సొసైటీ ద్వారా 826 మంది రైతులకు నాలుగు కోట్ల 20 లక్షల రూపాయలను పంట రుణాల కింద ఇవ్వడం జరిగింది. సొసైటీ ద్వారా పంట రుణాలు తీసుకున్న 376 మంది రైతులకు 2 కోట్ల 19 లక్షలు రుణమాఫీ జరిగింది.మా పాలకవర్గం వచ్చిన తర్వాత కేసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు అందుబాటులో ఉండి వారి అభ్యున్నతికి పాటుపడుతుందని గర్వంగా చెబుతున్నాం. మా పాలకవర్గం ఎలాంటి తప్పిదాలు చేయలేదు. ఆనాడు అధికారులు చెప్పిన విధంగా మొక్కజొన్నల కొనుగోలు సెంటర్లలో ఉన్నటువంటి బస్తాలను మార్కెట్లో వేసి మూడు నెలలు తరలించకుండా ఉండడం వలన వచ్చిన తేడాను పాలకవర్గం ను బాధ్యులను చేయడంవలనే ఆనాడు కమిటీని రద్దు చేసినారు. మరలా కోర్టు నిర్ణయం ప్రకారం పునరుద్ధరించినందుకు , రైతు సోదరులకు సేవ చేసే భాగ్యం కలిగించినందుకు డి సి ఓ కు కృతజ్ఞతలు పాలకవర్గం తరుపున తెలిపారు.ఈ సమావేశంలో డైరెక్టర్స్ బీరం గోపాల్ రెడ్డి,నూ నావత్ శ్రీనివాస్,కొట్టం మహేందర్, సపవాట్.నంద, మర్రి.యాకన్న, కాలేరు .లక్ష్మయ్య, బొడ్డు లక్ష్మీ బిక్షం,తోట శోభ నాగన్న లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి.

## జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు ఇవ్వాలి.

**వరంగల్, నవంబర్21, తొవ్వ న్యూస్:**



వరంగల్ తూర్పునియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూం లు ఇవ్వాలి..టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బీ. దయాసాగర్..రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణికి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వడం ద్వారా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి. జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువుపొడగించడంతో గత ఏడాదిన్నర కాలంగా స్టిక్కర్లతో నడుస్తున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25 వేల మందికి అక్రిడిటేషన్ కార్డులున్నాయని, పర్మినెంట్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాలు, అధికారిక కార్యక్రమాల్లో విధుల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి కొత్త కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 40 వేల హెల్కార్డులు ఉన్నాయని, వీటిని కార్పొరేట్, ప్రయివేటు ఆసుపత్రులు గౌరవించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో కేవలం నిమ్స్ ఆస్పత్రిలో మాత్రమే పాక్షికంగా పనిచేస్తున్నాయని చెప్పారు. ఇతర ఏ ఆసుపత్రులోనూ వీటితో చికిత్సను అందించడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు కొత్త విధానం తేచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని, అదే విధానాన్ని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. కంట్రీబ్యూషన్ మాత్రం ప్రభుత్వమే భరించాలని సూచించారు. జర్నలిస్టుల పై ఇటీవల దాడులు పెరిగాయని, వాటి నిరోధానికి వెంటనే రాష్ట్ర, జిల్లా స్థాయిలో పోలీస్, న్యాయ, రెవెన్యూ, సమాచార, జీఏడీ శాఖలతో కలిపి హైపవర్ కమిటీలను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే సర్కారు జీవో ఇచ్చినప్పటికి అమల్లోకి రాలేదని, కార్మిక శాఖ పరిధిలో ఉన్న త్రైపాక్షిక కమిటీలను ప్రకటించి, సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా కలం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. వరంగల్ నగరంలోని దేశాయిపేటలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన జర్నలిస్టులకు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛన్లు, మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. ఇండ్లస్థలాల సమస్య ఏండ్ల తరబడి పెండింగ్లో ఉంటున్నదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ లోని వేయి మంది జర్నలిస్టులకు ఇండ్లస్థలాలను కేటాయించిందన్నారు. అందుకు ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి జర్నలిస్టుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కానీ సుప్రీంకోర్టు తీర్పుతో సమస్య మళ్ళీ మొదటికొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం కొత్త విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ తో పాటు మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నివాస సౌకర్యం లేక అనేక ఇబ్బందులు, కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీడబ్ల్యూజేఎఫ్ దీర్ఘకాలికంగా పనిచేస్తున్నదన్నారు. పాత్రికేయుల అభివృద్ధి, సంక్షేమమే ఏజెండాగా కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. జీవో నెంబర్ 239 ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందిందని, వేలాది జర్నలిస్టులు తమ సంఘంలో సభ్యత్వం కలిగి ఉన్నారని స్పష్టం చేశారు. కార్యక్రమం లో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్, కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు అనంతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, జిల్లా కోశాధికారి గాయపు రాజు రెడ్డి, జిల్లా నాయకులు కొమ్ము రాజు, విజయ్ భాస్కర్ రెడ్డి, సధిరం కుమార్, కుంటమల్ల అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్తలచే వరి పొలంలో క్షేత్ర ప్రదర్శన.

## డాక్టర్ .వెంకట్ రెడ్డి.

**ఖానాపూర్, నవంబర్ 21 తొవ్వ న్యూస్:**




ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం , తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా, వానకాలం 2025 లో , రైతులకు ఉచితంగా, ప్రతి రెవెన్యూ గ్రామానికి, వరంగల్44(సిద్ధి) వరి రకం పునాది విత్తనం, ఒక్కటి 10కిలోల సంచి చొప్పున, ఇద్దరు రైతులకు, మొత్తం 14 రెవెన్యూ గ్రామాలకు...28 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగింది.దీనిలోభాగంగాబుధరావుపేట గ్రామానికి చెందిన, రైతు చెడిపాక ఉపేందర్ వరి పొలంలో “క్షేత్ర ప్రదర్శన” నిర్వహించడం జరిగింది. డాక్టర్ వెంకట్ రెడ్డి, ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్, పంట కీటకాల విభాగం మాట్లాడుతూ, ఈ రకము 140 రోజుల నిడివి కలిగి ఉండి, ఉల్లికోడు, కాటుక తెగులును తట్టుకొని మేలైన దిగుబడి ఇస్తుందని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకులు, నర్సంపేట కే. దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ వరి రకము చౌడును తట్టుకుంటుందని, ఎక్కువ ఎత్తు పెరగకుండా, పాదులు బలంగా ఉండి మొన్న తుఫాన్ కు కింద పడకుండా బలంగా ఉందని, సన్న రకం కాబట్టి అధిక దిగుబడి వచ్చి, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బోనస్ కూడా వర్తిస్తుందని అన్నారు. అలాగే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం, నాణ్యమైన విత్తనం రైతు పొలంలో తయారుచేసుకొని తనతోపాటు గ్రామంలోని చాలామంది రైతులకు బహిరంగ మార్కెట్ కన్నా తక్కువ ధరకు అందజేయడం. కాబట్టి, సదరు రైతులందరూ, ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో తెగుళ్ల విభాగపు శాస్త్రవేత్త రమ్య, వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ ,మండల వ్యవసాయ అధికారి, ఖానాపూర్ భోగ శ్రీనివాస్, ఏఈఓ లు అంకుశవలి, రాజ్కుమార్ , రైతులు లాల్ సాహెబ్, గిరగాని నర్సయ్య,చెడిపాక రామస్వామి, సోమ వెంకటరెడ్డి, నారగొని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా ఎస్పీ గా శబరీష్



**తొవ్వ , ప్రతినిధి .సెప్టెంబర్ 21:**
మహబూబాబాద్ జిల్లా ఎస్పీ గా శబరీష్ రానున్నారు ప్రస్తుతం ఇక్కడ ఎస్పీ గా విధులు నిర్వహిస్తున్న సుధీర్ రాంనాథ్ కెకెన్ ములుగు కు బదిలీ అయ్యారు అయన స్థానంలో ములుగు జిల్లా ఎస్పీ గా విధులు నిర్వహిస్తున్న శబరీష్ మహబూబాబాద్ జిల్లా కు రానున్నారు

# ములుగు జిల్లా ఎస్పీ గా సుధీర్ రాంనాథ్ కెకెన్



**తొవ్వ ,ములుగు ప్రతినిధి .సెప్టెంబర్ 21:**
ములుగు జిల్లా ఎస్పీ గా సుధీర్ రామ్ నాథ్ కెకెన్ రానున్నారు ప్రస్తుతం ఇక్కడ ఎస్పీ గా విధులు నిర్వహిస్తున్నశబరీష్ మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు అయన స్థానంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ గా విధులు నిర్వహిస్తున్న సుధీర్ రాంనాథ్ కెకెన్ ములుగు జిల్లా కు రానున్నారు

# కార్మిక వర్గాలకు తిరుగుబాటు తత్వం నేర్పింది సిపిఐ,

## పేద ప్రజలకు చోటు, గూడు, చూపెట్టింది కమ్యూనిస్టు పార్టీ,

## భారత కమ్యూనిస్టు పార్టీ నూరు వసంతాలు పండుగకు తరలి రావాలి,

## సిపిఐ మాజీ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి,







**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి నవంబర్ 21,**

కార్మిక వర్గాలకు తమ హక్కుల కోసం పోరాడేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు చేసి వారికి హక్కులు సాధించి పెట్టిందని సిపిఐ మాజి జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి అన్నారు. నూరు సంవత్సరాల భారత కమ్యూనిస్టు పార్టీ ఉత్సవాలకు రాష్ట్ర ప్రజలు తరలివచ్చేందుకు బస్సు జాత నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అధ్యక్షత వహించగా, బస్సు జాత మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుంచి కురవి మండలానికి చేరుకోగానే జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి రాష్ట్ర నాయకులకు పూలమాలలు వేసి డప్పులు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. అమరవీరుల లియాకత్ అలీ) స్థూపం వద్ద నుంచి ఆలయ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో దోపిడీ వివక్షతల అసమాన తలపై అణగారిన వర్గాలకు బాసటగా నిలిచి వారి బానిస బతుకులకు హక్కులు సాధించుకునేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ అండగా నిలిచి పోరాటాల పటిమలను వారికి నేర్పించింది సిపిఐ పార్టీ అని అన్నారు. 100 సంవత్సరాలు కలిగిన చరిత్ర కలిగిన పార్టీ నేడు ప్రజలందరితో కలిసి పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు అందరితో కలిసి నూరు సంవత్సరాల పండగను ఘనంగా జరుపుకునేందుకు ఈ బస్సు జాతను ఏర్పాటు చేసి ప్రజలకు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

**తక్కెలపల్లి శ్రీనివాసరావు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,**

పాలకవర్గాలు భూస్వాములు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ వారికి రక్షణ కవచంగా నిలబడుతూ మతతత్వ దోరణలు పెరిగిపోకుండా కార్మిక వర్గాలకు అండగా నిలబడి వారి హక్కులు సాధించుకునేందుకు సహాయ సహకారం అందించామని అన్నారు. డిసెంబర్ నెల 26 వ తేదీన ఖమ్మం లో జరిగే బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలివచ్చి భారత కమ్యూనిస్టు పార్టీని ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఈ బస్సు జాతకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ. డిహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్. సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి. బి అజయ్ సారథి. నెల్లూరు నాగేశ్వరరావు. టౌన్ కార్యదర్శి తురక రమేష్. బుర్ర సమ్మయ్య. బుడమ వెంకన్న. బొల్లం ఉప్పలయ్య. కలగూర నాగరాజు. అబ్దుల్ రషీద్. సీనియర్ నాయకులు దూదికట్ల సారయ్య. దడగలు నరసయ్య. సుగుణ. నవ్య. రవి. ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకట్. కార్యకర్తలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీ ఉచ్చులో చిక్కిన సంధ్యా రాణి

## యూపీఐ ద్వారా రూ.10,000 లంచం స్వీకరిస్తూ ఉచ్చులో చిక్కిన మిషన్ భగీరథ ఇంజనీరు

## పనుల కొలతలు, తుది బిల్లుల పంపిణీ కోసం లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణ



**తొవ్వ జనగాం, 21 నవంబర్ 2025 :**


జనగామ జిల్లాలోని పాలకుర్తి సబ్ డివిజన్ మిషన్ భగీరథ (ఇన్‌ట్రా) ఉప కార్యనిర్వాహక ఇంజనీరు కూనమల్ల సంధ్యా రాణి, రూ.10,000 లంచం తీసుకుంటున్న సమయంలో తెలంగాణ అవినీతినిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డారు. ఫిర్యాదుదారు చేసిన పైప్‌లైన్ పనులకు సంబంధించిన కొలతలు (ఎం%ఖ%-బుక్) తనిఖీ చేసి, చివరి బిల్లులను కార్యనిర్వాహక ఇంజనీరు గారికి పంపేందుకు ఈ లంచం డిమాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. లంచం డబ్బును సంధ్యా రాణి తన వ్యక్తిగత సహాయకుడు మహేందర్ యూపీఐ ఖాతా ద్వారా స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి పట్టుకున్నారు. ఈ ఘటనతో మిషన్ భగీరథ పనుల్లో జరుగుతున్న అవినీతి మరోసారి బహిర్గతమైంది.ఏ ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు కాల్ చేయాలని ఏసీబీ విజ్ఞప్తి చేసింది. అదనంగా, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్, ఎక్స్ (%ఙవశ్రీఖఅస్త్రఖఙు ూజదీ%), అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ఏసీబీ భరోసా ఇచ్చింది.

# పేరుకే అత్యవసర ప్రధమ చికిత్సకేంద్రాలు...

## కానీ ఎవరు అందుబాటులో వుండరు....

**తొవ్వ ,నర్సింహులపేట .నవంబర్ 21:**


బోర్డులు మాత్రం 24/7



పేరుకే అత్యవసర ప్రధమ చికిత్స కేంద్రాలు... కానీ ఎవరు అందుబాటులో వుండరు , 24/7 అంటూ పెద్ద పెద్ద అక్షరాలతో బోర్డులు మాత్రం ఉదరగొట్టేలా పెడుతూ సూది మందు కి ఇంత , మందు గోలికి ఇంత అంటూ తీసుకుంటారు కానీ ఆపదలో వున్నామంటే మాత్రం ఎవరు చికిత్సకు ముందుకురారు , జిల్లాలోమాత్రం మేము ప్రధమ చికిత్స నిర్వాహకులం అంటూ అసోసియేషన్ లు ఏర్పాటు చేసుకుంటూ అమాయక గిరిజన జిల్లా లో దోపిడీ సాగిస్తున్నారు. ఓ సామాన్యుడు అత్యవసర చికిత్స అందించలేకపోతున్న మండల RMP ల పై ఆవేదన చెంది మెసేజ్ రూపంలో తొవ్వ ప్రతినిధికి సమాచారం అందించి గోడు వెళ్లబోసుకున్నాడు వివరాల్లోకి వెళితే నర్సింహులపేట మండల కేంద్రంలో ఉన్నటువంటి %=ఫీ% డాక్టర్లు ఎవరయితే ఉన్నారో కనీసం రాత్రి వేళల్లో ప్రజలకు అందుబాటులో లేరని , నిన్న రాత్రి 10 గంటల సమయంలో బాధితుడికి చిన్న అనారోగ్య సమస్య రావడం నర్సింహులపేట లో ఉన్నటువంటి పెద్ద బోర్డులు పెట్టుకుంటువంటి డాక్టర్లు ఎవరియతే ఉన్నారో వల్ల అందరికి నెం ఫోన్ చేయడం జరిగిందని ఒక్కరు కూడా ఫోన్ లిఫ్ట్ చేయలేదు ఒక్కరు ఫోన్ లిఫ్ట్ చేసి కూడా నేను రాలేను అనడం తో సమస్య తో బాధపడుతూ ఇంటికి వెళ్లి కూడా పది నిమిషాలు డోర్ కొట్టడం జరిగిందని అయిన కూడా డోర్ తీయకపోవడం ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం తో రాత్రులు అలాగే ఉండి తెల్లవారి మహబూబాబాద్ కు వెళ్లి చికిత్స తీసుకున్నట్టు బాధితుడు తెలిపారు .గ్రామాల్లో వుండే లు ఇలా వున్నారని బాధితుడు చెప్పడం గమనార్హం

# రాష్ట్రం లో భారీగా ఐపీఎస్‌ల బదిలీ లు

తొవ్వ ,ప్రతినిధి , నవంబర్ 21:




తెలంగాణ రాష్ట్రంలో భారీగా ఐపీఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసిందిరాష్ట్ర ప్రభుత్వం అందులో భాగంగా శుక్రవారం డిజిపి ఆఫిస్ నుంచి . 32 మంది ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు , అందులో భాగంగా దేవేంద్ర సింగ్ చౌహాన్?ను అదనపు డీజీ పర్సనల్‌గా బదిలీ చేశారు. పరిమళ హనా నూతన్ జేకబ్‌ను సీఐడీ డీఐజీ, పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా చేతన మైలబత్తుల, మహేశ్వరం డీసీపీగా నారాయణ రెడ్డి, నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా పద్మజ, నాగర్ కర్నూల్ ఎస్పీగా పాటిల్ సంగ్రామ్ సింగ్, హైదరాబాద్ దక్షిణ మండలం డీసీపీగా కిరణ్ ఖరే నియమితులయ్యారు.ఎంబీఈఐటీ డీసీపీగా రూపేశ్?, మహబూబాబాద్ ఎస్పీగా శబరీశ్?, ములుగు ఎస్పీగా సుధీర్, కుమురం భీం ఆసిఫాబాద్ ఎస్పీగా నితికా పంట్, టీఎస్ఎస్?పీ ఆదిలాబాద్ రెండో బెటాలియన్ కమాండెంట్?గా కాంతిలాల్ సుభాశ్, హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీగా గైక్వాడ్ వైభవ, జయశంకర్ భూపాలపల్లి ఎస్పీగా సిరిశెట్టి సంకేత్, మల్కాజిగిరి డీసీపీగా శ్రీధర్, వనపర్తి ఎస్పీగా సునీత ,సీఐడీ డీజీగా పరిమళా నూతన్ ,పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్?గా ఎం.చేత మహేశ్వరం డీసీపీగా నారాయణ్ రెడ్డి, నార్కోటిక్ ఎస్పీగా పద్మ ,మల్కాజ్ గిరి డీసీపీగా శ్రీధర్ ,సౌత్ జోన్ డీసీపీ కిరణ్ ఖారే నాగర్ కర్నూల్ ఎస్పీగా సంగ్రామ్ సింగ్ వికారాబాద్ ఎస్పీగా స్నేహ మెహ్రా ,టాస్క్ ఫోర్స్ డీసీపీగా వైభవ్ గైక్వాడ్ ములుగు ఎస్పీగా సుధీర్ రామ్ నాథ్ కెకెన్ , భుపాలపల్లి ఎస్పీగా సంకేత్ ,వనపర్తి ఎస్పీగా సునీత ఎస్ఎం ఐటీ డీసీపీగా రూపేశ్ ,మహబూబాబాద్ ఎస్పీగా శబరీశ్,ఆసిఫాబాద్ ఎస్పీగా నిఖితా పంత్నార్కోటిక్ ఎస్పీగా గిరిధర్ భూపాలపల్లి ఎస్పీగా సంకీర్త్ , గవర్నర్ ఏడీసీగా పి.సుభాశ్ పెద్దపల్లి రామగుండం డీసీపీగా బి.రామ్?రెడ్డికొత్తగూడెం ఓఎస్డీగా అవినాశ్,ఉట్నూర్ ఏఎస్పీగా కాజల్,భువనగిరి ఏఎస్పీగా రాహుల్ రెడ్డి,జగిత్యాల ఏఎస్పీగా శేషాద్రిని రెడ్డిములుగు ఏఎస్పీగా శివం ఉపాధ్యాయ,భైంసా ఎస్డీపీఓగా రాజేశ్ మీనా. ఆదిలాబాద్ ఏఎస్పీగా మౌనిక ఏటూరు నాగారం ఏఎస్పీగా మనన్ భట్, నిర్మల్ ఏఎస్పీగా పి.సాయికిరణ్, వేములవాడ ఏఎస్పీగా రుత్విక్ సాయికొట్టె, సత్తుపల్లి ఏసీపీగా యాదవ్ వసుంధర, టీజీ ట్రాన్స్ కో ఎస్పీగా శ్రీనివాస్,రా రాచకొండ క్రైమ్స్ డీసీపీగా గుణశేఖర్ లు వున్నారు ,

# కొత్త బాస్ తో అయిన శాంతి "భద్రత "పెరిగేనా ?

**తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 21**

నవ సమాజాన్ని నిర్మించాల్సిన యువత అసాంఘిక కార్యకలాపాలకు అలవాటు పడి మత్తులో చిత్తవుతూ మానవ మృగాలుగా మారుతున్న హృదయ విదారక సంఘటనలు మండలంలో చోటుచేసుకుంటున్న తీరు తేటతెల్లమవుతుంది.వివరాల్లోకి వెళితే మండలంలో 36 గ్రామపంచాయతీలు ఉండగా అన్ని గ్రామాలు, శివారు తండాల్లో బెల్టు షాపులతో మద్యం, పట్టణ ప్రాంతాలకు వెళ్లిన యువతతో గంజాయి గ్రామాల్లోచేరి రాజ్యమేలుతున్నాయి అనడంలో సందేహం లేదు. ఎన్నో ఆశలు పెట్టుకొని కన్న తల్లిదండ్రులు చదువులు చదివిస్తే ఆరా కోర చదువులు కొనసాగించి చెడు వ్యసనాలకు బానిసలై గ్రామాలకు చేరుకొని తల్లిదండ్రులను



వేధించడంతోపాటు మానవ మృగాలుగా మారి హృదయ విదారక సంఘటనలు చేస్తున్న తీరు గ్రామాల్లో మహిళలను వణికిస్తోంది. ఇటీవల నెల్లికుదురు పట్టణంలో మద్యం మత్తులో ఒంటరి మహిళను హత్య చేసిన విషయాన్ని మరువక ముందే శివారు గ్రామమైన రామన్నగూడెంలో గత రెండు రోజుల క్రితం వృద్ధ మహిళను హత్యాచారం చేసి హత్య చేయడంతో మండలంలోని మహిళలు ఆక్రోషంతో మండిపడుతున్నారు. ఇలాంటి యువత పై ఎలాంటి కేసులు నమోదు చేయకుండా ఎన్కౌంటర్ చేయాలని నినాదం తో మహిళలు కదం తొక్కుతున్నారు. కాగా ఆకతాయిలుగా వ్యవహరిస్తున్న వీరు తల్లిదండ్రుల మాటలను సైతం లెక్క చేయకపోవడంతో పాటు చిన్న చిన్న పనులు చేస్తూ వచ్చిన మొత్తాన్ని మద్యం గంజాయి సేవనం కే వెచ్చిస్తూ గ్రామాల్లో యువతను నిర్వీర్యం చేస్తున్న తీరు కళ్ళకు కట్టినట్లుగా కనబడుతుంది. వీరికి గ్రామాల్లో గత ప్రభుత్వం నిర్మించిన స్మశాన వాటికలు, డంపింగ్

**"గంజాయి, మద్యం ,బెల్ట్ షాపులు ఆగేనా ..?**

**మృగాలుగా మారుతున్న యువత!**

**నెల్లికుదురు, రామన్నగూడెం సంఘటనలతో వణికిపోతున్న ఒంటరి వృద్ధ మహిళలు !!**

**గంజాయి,మద్యం త్రాగేవారికి అడ్డాలుగా మారిన స్మశాన వాటికలు, నర్సరీలు, డంపింగ్ యార్డులు !!!**

**గ్రామాల్లో కొరవడిన పోలీస్ పెట్రోలింగ్ !!!**



యార్డులు, పల్లె ప్రకృతి వనాలు అడ్డాలుగా మార్చుకొని అసాంఘిక కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు వెలవడం, వీరికి మరింత సులువు అవుతుంది. కాగా గ్రామాల్లో ఎలాంటి నిఘా లేకపోవడం, పోలీసుల పెట్రోలింగ్ లేకపోవడం దీంతో యువత రెచ్చిపోతున్నారు అనడంలో సందేహం లేదు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు చొరవ చూపి గ్రామాల్లో పోలీసింగ్ వ్యవస్థను పటిష్టం చేయకపోతే యువత మరింత చెడుదారులకు వెళ్లే ప్రమాదం ఉందని మేధావులు, వివిధ పార్టీల నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అధికారులు ప్రభుత్వానికి పేరుతెచ్చేలా పనిచేయాలి

### వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

**తొవ్వ ,వర్ధన్నపేట , నవంబర్ 21:**




అధికారులు ప్రభుత్వానికి పేరుతెచ్చేలా పనిచేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు ,మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కొనసాగుతున్న వరంగల్ జిల్లా 'దిశా' (జిల్లా అభివృద్ధి సహకార , మానిటరింగ్ కమిటీ) సమావేశంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పాల్గొని ,మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వేగవంతం చేయాలని, ప్రజలకు సేవలు మరింత సమర్ధవంతంగా చేరేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా కొనసాగుతున్న రహదారి నిర్మాణాలు, కల్వర్టులు, గ్రామీణ అభివృద్ధి పనుల్లో ఎలాంటి ఆలస్యం లేకుండా నిర్దిష్ట కాలానికి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను సమయానుగుణంగా పరిష్కరించాలని, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు విషయంలో పారదర్శకత పాటించాలని ఆయన అన్నారు....ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి.ఆర్.ఓ విజయలక్ష్మి, డిఆర్డీఓ రామిరెడ్డి, పలు శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు...

## ఇందిరమ్మ లబ్ధిదారుల సంబంధిత సమస్యలను పరిష్కరించాలి

### సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి

తొవ్వ ,ప్రతినిధి , నవంబర్ 21:



మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మున్సిపాలిటీలో మున్సిపల్ డి ఈ హౌసింగ్ ఏఈ వార్డ్ ఆఫీసర్లతో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్ధిదారులకు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యలన్నీ పరిష్కరించి లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని అన్నారు అధికారులు పెట్టే కొర్రీలతో ఇందిరమ్మ లబ్ధిదారులు భయభ్రాంతులకు గురై మధ్యలోనే కొంతమంది ఇండ్లు కట్టాలా వద్ద అని ఇబ్బందులు పడుతున్నారని అటువంటి సమస్యలు రాకుండా అధికారులు కృషి చేయాలని అన్నారు ఈ సందర్భంగా పట్టణంలోని ఇందిరమ్మ లబ్ధిదారులకు ఎటువంటి సమస్యలు వచ్చినా సంబంధిత అధికారులు వెళ్లి పరిష్కరించి ఇండ్లు సక్రమంగా నిర్మించుకొని బిల్లులు ఇచ్చే విధంగా పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు చరణ్ భాస్కర్ మరియు రేషపల్లి నవీన్ జనగం ప్రవీణ్, గాదం శ్యాంప్రసాద్ యాదవ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం

తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 21:




స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) సిద్ధమవుతోంది. నవంబర్ 26 లేదా 27వ తేదీన పంచాయతీ ఎన్నికల నగారా మోగనుందని తెలుస్తోంది. మొత్తం మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ ఎన్నికల నిర్వహణపై ఇప్పటికే జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. ఈ ఎన్నికలను చాలా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు ఎస్ఈసీ స్పష్టం చేసింది.

## మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం....

### ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్

**తొవ్వ మహబూబాబాద్, నవంబర్.21:**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీలో భాగంగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కంబాల చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని చేప పిల్లల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో 17 చెరువులో గాను ఇప్పటికే కొన్ని కబ్జాదారుల కోరల్లో ఉన్నటువంటి వాటిని విడిపించి ఎఫ్ టి ఎల్ ఏర్పాటు చేసి బఫర్ జోన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.చెరువు శిఖాలలో ఎలాంటి నిర్మాణాలను ఇతరులు చేయకూడదని సభాముఖంగా కబ్జాదారులను హెచ్చరించారు. మా ప్రభుత్వం నాణ్యమైన చేపపిల్లను పంపిణీ చేస్తున్నదని అట్టి చేపలతో మత్యకారులు అభివృద్ధి బాటలో పయనించాలని వారు కోరారు ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా జిల్లా మత్స్యశాఖ అధికారి శివప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే ప్రారంభమైన చేప పిల్లల పంపిణీ కార్యక్రమం రెండు నియోజకవర్గాల్లో విజయవంతంగా పోయడం జరుగుతుందని నాణ్యమైన చేప పిల్లలు కొలత సరి చూసుకునే మేము ఈ చెరువులలో వదలడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, చీఫ్ ప్రమోటార్ శ్రీ కొత్తూరు రమేష్ మాట్లాడుతూ 350 చెరువులు, 72 సొసైటీలు, 4099 మంది సభ్యులు ఉన్నటువంటి మహబూబాబాద్ నియోజక వర్గములో నేటి నుంచి ప్రారంభమైన ఉచిత చేప పిల్లల పంపిణి కార్యక్రమం సజావుగా జరగాలని సొసైటీ అధ్యక్షులు సభ్యులు చెరువు దగ్గరకు వచ్చినటువంటి చేప పిల్లలను సరిచూసుకొని కొలత ప్రకారం లెక్క ప్రకారం తీసుకొని చెరువులలో పోసుకోవాల్సిందిగా కోరారు. ఉచిత చేప పిల్లలు పోసుకొని అభివృద్ధి బాటలో ప్రయాణించాలని ప్రభుత్వము మత్యకారుల కోసం ఒక ప్రత్యేకమైన కార్యక్రమం మత్స్యకారుల కొరకే ప్రవేశపెట్టింది అట్టి పథకాన్ని మత్యకారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ దామేర శ్రీనివాస్, సంఘ అధ్యక్షులు సింగాని అశోక్, కార్యదర్శి పిల్లి దశరథ నడిగడ్డ సంఘ అధ్యక్షులు అనుమతులు గడ్డ సంఘ అధ్యక్షులు గంగపుత్ర సంఘల అధ్యక్షులు నడిగడ్డ అధ్యక్షులు కొప్పు వీరయ్య సెక్రెటరీ కోళ్ల నాగరాజు కోశాధికారి ఐలయ్య హనుమంతుని గడ్డ అధ్యక్షులు గుర్రం వెంకన్న సెక్రెటరీ ఉత్సవ బాలకృష్ణ కోశాధికారి తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాకు మరింత సమయం కావాలి

### ఫిర్యాదులపై పూర్తి వివరణ ఇస్తా..

### స్పీకర్ ను కోరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తొవ్వ ,ప్రతినిధి :** రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయం లో రాజకీయలు మరింత హీట్ ఎక్కిస్తున్న సమయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి వివరణకు అదనంగా మరింత సమయం కావాలని లేఖ అందజేశారు. కడియంకు స్పీకర్ ఈ నెల 23వ తేదీన హాజరు కావాల్సిందిగా నోటీసులు జారీ చేయగా.. గడువుకు ముందుగానే కలిశారు. తనపై వచ్చిన ఫిర్యాదులకు సంబంధించిన పూర్తి వివరణ సిద్ధం చేయడానికి కొంత మరింత సమయం ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై స్పీకర్ సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఇదే కేసులో మరో ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా స్పీకర్ నోటీసులు జారీ చేశారు. ఆయన 23వ తేదీన హాజరవుతారా లేదా అన్న విషయంలో ఉత్కంఠ నెలకొంది. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలపై తీసుకోబోయే నిర్ణయాలు, రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాలపై కీలక ప్రభావం చూపనున్నా యని రాజకీయ వర్గాలు అంచనా అయితే సమయం తీసుకొని నియోజవర్గ నేతలతో మాట్లాడి స్వతహాగా కడియం రాజీనామా చేస్తారనే చర్చలు పార్టీ నేతల్లో బలంగా వినిపిస్తుంది ఏదిఏమైనా వేచి చూడాలి